# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 344, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం - 26 - ఫిబ్రవరి - 2025


## ఢిల్లీ మద్యం పాలసీతో
# రూ.2 వేల కోట్ల నష్టం..



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం పాలసీపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) సంచలన నివేదికను బయటపెట్టింది. గత ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పాలసీతో ప్రభుత్వ ఖజానాకు రూ.2 వేల కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు పేర్కొంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నిలకు ముందు కాగ్ నివేదిక బయటకు రాగా..

## డీఎస్సీపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం అన్ని విధాలా సాయం చేస్తోందన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి జరుగుతోందని ఆయన స్పష్టం

అమరావతి, ఫిబ్రవరి 25: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. మంగళవారం అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి జరుగుతోందని

## బాధ్యులైన వారిపై విచారణ
# చేపట్టాలని కేటీఆర్ డిమాండ్



సహాయక చర్యలను వేగవంతం చేయాలన్న కేటీఆర్

మంత్రులు రాజకీయాలు మాట్లాడుతున్నారంటూ హరీశ్ రావు ఆగ్రహం

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై జ్యుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని

## మార్చి 20 లోగా బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక.



- ప్రస్తుతం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకుగాను 12 చోట్ల ఎన్నికలు పూర్తయ్యాయి.
- పార్టీ రాష్ట్ర విభాగాల్లో ఎన్నికలు పూర్తికాగానే జాతీయ అధ్యక్షుడి ఎన్నికలు నిర్వహించనున్నారు.

ఢిల్లీ: వచ్చే నెల 20వ తేదీలోగా బీజేపీ కి నూతన జాతీయ అధ్యక్షుడు ఎన్నిక కానున్నారు. పార్టీ రాష్ట్ర విభాగాల్లో ఎన్నికలు పూర్తికాగానే జాతీయ అధ్యక్షుడి ఎన్నికలు నిర్వహించనున్నారు. జేపీ నడ్డా వారసుడిగా కొత్త అధ్యక్షుడి ఎన్నిక జనవరిలో

## పథకాల అమలుపై
# సీఎం కీలక ప్రకటన..

ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి స్పష్టం

- రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు
- తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం..
- మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా
- ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని,



వివరాలు 2లో..

అమరావతి, ఫిబ్రవరి 25: అసెంబ్లీ వేదికగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తల్లికి వందనం సహా.. అనేక పథకాల అమలును ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం..

## అధికారం కోల్పోయిన తర్వాత
# వైసీపీకి వరుస ఎదురు దెబ్బలు

- బాలినేని నేతృత్వంలో పవన్ సమక్షంలో జనసేనలో చేరనున్న కార్పొరేటర్లు
- ఇప్పటికే పలుమార్లు వాయిదా పడ్డ చేరిక కార్యక్రమం
- 23 మంది సభ్యులు కూడా జనసేనలో చేరితే మొత్తం ఒంగోలు రాజకీయమే మారిపోతుందని రాజకీయ విశ్లేషకులు చెపుతున్నారు.

అమరావతి: గత ఎన్నికల్లో ఓటమిపాలైన తర్వాత వైసీపీకి వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో పలు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు వైసీపీ



చేజారాయి. తాజాగా ఒంగోలులో వైసీపీకి మరో భారీ షాక్ తగలబోతోంది. 20 మంది వైసీపీ కార్పొరేటర్లతో పాటు ముగ్గురు కో-ఆప్షన్ సభ్యులు జనసేనలో చేరబోతున్నారు. ఈ రోజు సాయంత్రం మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో వీరంతా జనసేన తీర్థం పుచ్చుకోబోతున్నారు. వైసీపీ కార్పొరేటర్లు జనసేనలో చేరేందుకు కొన్ని రోజులుగా ప్రయత్నాలు కొనసాగుతున్నప్పటికీ... పవన్ అందుబాటులో లేకపోవడంతో ఈ కార్యక్రమం పలుమార్లు వాయిదా పడింది. బాలినేని వైసీపీలో ఉన్న సమయంలో

## వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించారు,
### వైసీపీ సభ్యుల వ్యాఖ్యలపై మంత్రి లోకేశ్ ఫైర్



- "రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఎన్నికల ముందే ఎన్డీయేకు మద్దతు తెలిపాం.
- "ఇష్టం వచ్చినట్టు విమర్శలు చేయడం కాదు. వీసీలకు ఎవరు ఫోన్ చేసి రాజీనామా చేయమని బెదిరించారో
- తెలుగు ప్రసంగాన్ని చదవమని వైసీపీ సభ్యులు డిమాండ్

## అరచేతిలో వైకుంఠం చూపించారు..
# కూటమి ప్రభుత్వంపై షర్మిల విసుర్లు

పథకాలను అమలు చేస్తారని ఎదురుచూస్తున్న ప్రజలు

- ప్రజల అంచనాలకు భిన్నంగా 30 మోసాలు, 60 అబద్ధాలు
- 8 నెలలు దాటినా ఇచ్చిన హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారో ఇంకా
- సూపర్ సిక్స్ పథకాలపై క్లారిటీ లేనే లేదని
- నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకం కోసం కోటి మంది మహిళలకు ఎదురుచూపులు

విజయవాడ: శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం పూర్తిగా సత్యదూరమని



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.. ప్రజల అంచనాలకు భిన్నంగా 30 మోసాలు, 60 అబద్ధాలు అనే సామెతను తలపించిందని విమర్శించారు. ఇవాళ(మంగళవారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారని.. కూటమి కరపత్రాన్ని చదివించారని మండిపడ్డారు. అరచేతిలో వైకుంఠం చూపించడం తప్పా.. మేనిఫెస్టో హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన ఎక్కడా లేదని అన్నారు. 8 నెలలు దాటినా ఇచ్చిన హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారో ఇంకా ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. మిగతా..2లో

## పవన్ కల్యాణ్ కు రాజకీయ అవగాహన లేదు



2లో

- జనసేన ప్రతిపక్ష హోదా తీసుకోవాలి లేదా వైసీపీకి ఇవ్వాలన్న బొత్స
- గవర్నర్ ప్రసంగంలోని అంశాలు సత్యదూరంగా ఉన్నాయని విమర్శ
- వైసీపీ సభ్యులను లోకేశ్ బెదిరిస్తున్నారని మండిపాటు

## ఢిల్లీకి బయల్దేరుతున్న రేవంత్ రెడ్డి...
# ప్రధాని మోదీతో భేటీ



- బీసీ రిజర్వేషన్లపై మోదీతో చర్చించనున్న రేవంత్ రెడ్డి
- పలువురు కేంద్ర మంత్రులను కలవనున్న సీఎం
- రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ పెద్దలతో చర్చించే అవకాశం

## ఆ విషయం నిరూపించాలి..
### రేవంత్‌కు కిషన్‌రెడ్డి మాస్ సవాల్



- తన రాజకీయ జీవితంలో ఏనాడూ పదవుల కోసం పాకులాడలేదని స్పష్టం
- ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉంది..
- దేశం మీద భక్తితో జెండా మీద గౌరవంతో బీజేపీలో మాములు కార్యకర్తగా వచ్చి ఈ స్థాయికి వచ్చానని
- ఓటు వేయమంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను తన పాలనకు రెఫరెండంగా తీసుకుంటారా మిగతా..2లో

## రేవంత్ రెడ్డిని తరిమి కొడతామని
# లగచర్ల రైతులు అంటున్నారన్న కేటీఆర్

- కాంగ్రెస్ పార్టీకి ఆదరణ ఉందనుకుంటే కడియం శ్రీహరి రాజీనామా చేయాలన్న కేటీఆర్
- పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని జోస్యం
- తెలంగాణలో దోచుకొని ఢిల్లీలో కప్పం కడుతున్నాడని ఆరోపించారు.
- కొడంగల్‌లోని లగచర్లలో లంబాడ సోదరుల భూములు లాక్కునే ప్రయత్నం చేశారని ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు.



వివరాలు 2లో..

హైదరాబాద్ : స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి దమ్ముంటే తన పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘనపూర్‌కు చెందిన మాజీ జెడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మల్లిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఇటీవల తాను లగచర్లకు వెళ్లానని, వేలాది మంది రైతులు తరలివచ్చారని,

## రూ.90 కోట్లు ఖర్చు పెట్టించారన్న కాంగ్రెస్ నేత
# చిన్నారెడ్డి వీడియోను ట్వీట్ చేసిన హరీశ్ రావు

జీవన్ రెడ్డితో రూ.90 కోట్లు ఖర్చు పెట్టించారన్న చిన్నారెడ్డి

ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు రూ.10 లక్షల వరకు ఇస్తామని ఖర్చు పెట్టించారని వెల్లడి

ఈ వీడియోను ఎక్స్ వేదికగా షేర్ చేసి కాంగ్రెస్‌పై హరీశ్ రావు విమర్శలు

హైదరాబాద్ : కాంగ్రెస్ నాయకుడే చెప్పాక కేసులు ఎందుకు పెట్టడం లేదని నిలదీత

మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి చేత రూ.90 కోట్లు ఖర్చుపెట్టించారని చిన్నారెడ్డి చెప్పాడని బీఆర్ఎస్ నేత, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు చిన్నారెడ్డి మాట్లాడిన వీడియో క్లిప్‌ను 'ఎక్స్' వేదికగా జత చేశారు. ఓట్లను కొనుగోలు



చేసే క్రమంలో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు ఇస్తామని హామీ ఇచ్చి, రెండున్నర లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చారని చిన్నారెడ్డి బట్టబయలు చేశారని పేర్కొన్నారు. ఈ విషయంపై ఈడీ, సీబీఐ, ఐటీ, ఎన్నికల కమిషన్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. సుమోటోగా తీసుకొని కేసులు ఎందుకు పెట్టడం లేదో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ నాయకులపై నిరాధారమైన కేసులు పెట్టటంలో చూపించే అత్యుత్సాహం ఈ విషయంలో ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. ఆధారాలు ఉన్నప్పటికీ, స్వయంగా కేబినెట్ ర్యాంకులో ఉండి, ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ నాయకుడే ఇంత మొత్తంలో ఖర్చు చేసినట్లు చెబుతుంటే కేసులు ఎందుకు పెట్టడం లేదో చెప్పాలన్నారు.

## రూ.90 కోట్లు ఖర్చు పెట్టించారన్న కాంగ్రెస్ నేత చిన్నారెడ్డి వీడియోను ట్వీట్ చేసిన హరీశ్ రావు

కాంగ్రెస్ మార్కు ప్రజా పాలన, రాజ్యాంగ పరిరక్షణ అంటే ఇదేనా? రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ దీనిని ఏ విధంగా సమర్థిస్తారు? ఏం సమాధానం చెబుతారు? బడే భాయ్, ఛోటే భాయ్ బంధానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి? బీజేపీ, కాంగ్రెస్ చీకటి ఒప్పందానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. వెంటనే కేసులు పెట్టి, విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

## రేవంత్ రెడ్డిని తరిమి కొడతామని లగచర్ల రైతులు అంటున్నారన్న కేటీఆర్

రేవంత్ రెడ్డిని తరిమి కొడతామని వారు అంటున్నారని పేర్కొన్నారు. సొంత నియోజకవర్గం కొడంగల్‌లోనే రేవంత్ రెడ్డికి దిక్కు లేదు, ఇక కడియం శ్రీహరిని ప్రజలు ఊరుకుంటారా అని ప్రశ్నించారు. నిత్యం నీతులు మాట్లాడే కడియం శ్రీహరికి దమ్ముంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ ఉందని ఆయన భావిస్తే రాజీనామా చేయాలని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో తాము సుప్రీంకోర్టుకు వెళ్లామని, పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయామని ప్రజలకు కూడా అర్థమైందని ఆయన అన్నారు. అయినా గాడిదను చూస్తేనే గుర్రం విలువ, చీకటిని చూస్తేనే వెలుతురు విలువ తెలుస్తుందని ఆయన అన్నారు. అలాగే రేవంత్ రెడ్డిని చూశాక కేసీఆర్ అంటే ఏమిటో అర్థమవుతోందని అన్నారు. తెలంగాణలో దోచుకొని ఢిల్లీలో కప్పం కడుతున్నాడని ఆరోపించారు. కొడంగల్‌లోని లగచర్లలో లంబాడ సోదరుల భూములు లాక్కునే ప్రయత్నం చేశారని ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. స్థానిక రైతులు అధికారుల వద్ద నిరసన తెలపడంతో, రేవంత్ రెడ్డి అహం దెబ్బతిని 40 మందిని జైల్లో పెట్టారని ఆయన అన్నారు. తాము న్యాయపోరాటం చేసి రైతులను జైళ్ల నుండి విడిపించామని వెల్లడించారు.

## అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీకి వరుస ఎదురు దెబ్బలు

వీరంతా ఆయన ఆశీస్సులతో కార్పొరేటర్లుగా గెలిచారు. బాలినేని వైసీపీని వీడి జనసేనలో చేరడంతో... వీరంతా కూడా ఆయన వెంటే నడుస్తామని చెప్పి, జనసేనలో చేరుతున్నారు. ఈ 23 మంది సభ్యులు కూడా జనసేనలో చేరితే మొత్తం ఒంగోలు రాజకీయమే మారిపోతుందని రాజకీయ విశ్లేషకులు చెపుతున్నారు.

## అరచేతిలో వైకుంఠం చూపించారు.. కూటమి ప్రభుత్వంపై షర్మిల విసుర్లు

సూపర్ సిక్స్ పథకాలపై క్లారిటీ లేనే లేదని చెప్పారు. జాబ్ క్యాలెండర్ లాంటి మిగతా హామీలపై అసలు ప్రస్తావనే లేదని వైఎస్ షర్మిల అన్నారు.

### హామీల అమల్లో విఫలం..

రాష్ట్ర పునర్ నిర్మాణం అంటూ కాలయాపన తప్పా.. పథకాలను అమలు చేస్తారని ఎదురుచూస్తున్న ప్రజలకు.. గవర్నర్ ప్రసంగం తీవ్ర నిరాశను మిగిల్చిందని అన్నారు. జలయజ్ఞం కింద చేపట్టిన దాదాపు 30 ప్రాజెక్టులు దశాబ్ద కాలంగా మూలుగుతుంటే .. వాటిని పూర్తి చేసే చిత్తశుద్ధి కూడా కూటమి ప్రభుత్వానికి లేదని చెప్పారు. రూ.3వేల నిరుద్యోగ భృతి కోసం 50 లక్షల మంది యువత 84 లక్షల మంది విద్యార్థులు తల్లికి వందనం పథకం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎకరానికి రూ.20 వేలు ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకం కోసం 54 లక్షల మంది రైతులు.. ఉచిత ప్రయాణం, నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకం కోసం కోటి మంది మహిళలకు ఎదురుచూపులు తప్పడం లేదన్నారు. పేదవాళ్లకు సొంత ఇంటి కోసం చేపట్టిన టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం లేదని చెప్పుకొచ్చారు. అందుకే ఈ నెల 28వ తేదీన ప్రవేశపెట్టే బడ్జెట్ ప్రజల ఆశయాలకు అద్దంపట్టేలా ఉండాలని,.. సూపర్ సిక్స్ హామీలను ఈ ఏడాది నుంచే అమలు చేసేలా నిధులు కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## బీసీ రిజర్వేషన్లపై మోదీతో చర్చించనున్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాసేపట్లో ఢిల్లీకి బయల్దేరుతున్నారు. తన పర్యటనలో భాగంగా రేపు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అవుతారు. బీసీ రిజర్వేషన్లపై ప్రధానితో ఆయన చర్చిస్తారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై చట్టం చేసి పంపిస్తామని... బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరనున్నారు. ప్రధానితో పాటు పలువురు కేంద్ర మంత్రులను రేవంత్ కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అభివృద్ధి పనులపై వారితో చర్చించనున్నారు. ఢిల్లీ పర్యటనలో కాంగ్రెస్ పెద్దలను కూడా రేవంత్ కలవనున్నారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులపై పార్టీ పెద్దలతో చర్చించే అవకాశం ఉంది. మరోవైపు సీఎం ఢిల్లీ పర్యటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఇప్పటి వరకు 36 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ సాధించింది ఏమీ లేదని అన్నారు. ఇప్పుడు 37వ సారి ఢిల్లీకి వెళ్లి ఏం సాధిస్తారని ఎద్దేవా చేశారు.

## పవన్ కల్యాణ్ కు రాజకీయ అవగాహన లేదు

అమరావతి : జనసేన కంటే తక్కువ సీట్లు వచ్చిన వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మండపడ్డారు. పవన్ కల్యాణ్ కు రాజకీయాలపై అవగాహన లేదని అన్నారు. జనసేన ప్రతిపక్ష హోదా తీసుకోవాలని, లేకపోతే వైసీపీకి ఇవ్వాలని అన్నారు. పవన్ అప్పొజిషన్ లో ఉంటానంటే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే పదవులను కాపాడుకోవడానికే తాము అసెంబ్లీకి వచ్చామని అంటున్నారని... అది కరెక్ట్ కాదని బొత్స అన్నారు. అసెంబ్లీలో గవర్నర్ చేసిన ప్రసంగంలోని అంశాలు సత్యదూరంగా ఉన్నాయని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం అంటూ గవర్నర్ మాట్లాడారని... అది కరెక్ట్ కాదని అన్నారు. కూటమి ప్రభుత్వం 21 యూనివర్సిటీ వీసీలలో 19 మందిని రాజీనామా చేయించిందని... వీసీల రాజీనామాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శాసనమండలిలో వైసీపీ సభ్యులను బెదిరించే విధంగా లోకేశ్ మాట్లాడుతున్నారని బొత్స మండిపడ్డారు. బెదిరింపులకు తాము భయపడబోమని అన్నారు. గ్రూప్-2 పరీక్షల అభ్యర్థులను కూటమి ప్రభుత్వం మభ్యపెట్టిందని దుయ్యబట్టారు.

## డీఎస్సీపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన

ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం అన్ని విధాలా సాయం చేస్తోందన్నారు. కేంద్రమే సాయం చేసి ఉండకపోతే.. మనకు మరిన్ని ఇబ్బందులు వచ్చి ఉండేవన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీని సీఎం చంద్రబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెంటిలేటర్‌పై ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామని చెప్పారు. గతంలో కౌరవ సభ.. ఇప్పుడు గౌరవ సభ అంటూ సీఎం చంద్రబాబు అభివర్ణించారు. అసెంబ్లీ అంటే దేవాలయంతో సమానమని తెలిపారు. అసెంబ్లీలో సోమవారం జరిగిన పరిణామాలు ఒక చీకటి రోజు అని తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననే వ్యక్తిని.. తన రాజకీయ జీవితంలో చూడటం ఇదే తొలిసారిని సీఎం చంద్రబాబు వ్యంగ్యంగా అన్నారు. ప్రతిపక్ష హోదా డిమాండ్ ఏ విధంగా సబబు అనేది ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రతిపక్ష హోదా మేం ఇచ్చేది కాదు.. ప్రజలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మా స్వార్థ ప్రయోజనాల కోసం తాము కలవ లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే కూటమిగా ఏర్పాడ్డామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు సైతం మూసివేశారని గుర్తు చేశారు. కానీ తాము 204 అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించామన్నారు. హామీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా వివరించారు. అలాగే హామీల అమలుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. పెన్షన్లను రూ.4 వేలకు పెంచామని.. అదే దివ్యాంగులకు పెన్షన్ రూ.6 వేలకు పెంచామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత వైసీపీ పాలనలో గ్రోత్ రేట్ ఎలా తగ్గిందో స్లైడ్స్‌తో సోదాహరణగా సీఎం చంద్రబాబు వివరించారు. 2024-25లో 12.94 శాతం గ్రోత్ వచ్చిందన్నారు. వైసీపీకి ఎన్డీఏకు ఓ ఏడాది సంపదలో తేడా రూ. 62 వేల కోట్లని ఆయన పేర్కొన్నారు. రూ. 9,54,576 కోట్లు అప్పులు పెట్టారని తెలిపారు. గ్రోత్ రేట్‌ను డబుల్ చేయగలిగితే.. నాలుగున్నర రెట్ల ఆదాయం పెరుగుతోందని చెప్పారు. దేశంలో అత్యధికంగా తలసరి ఆదాయం ఎక్కడా అంటే తెలంగాణలో అని తేలిందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## మార్చి 20 లోగా బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడి ఎన్నిక.

జరగాల్సి ఉండగా.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, బీజేపీ రాష్ట్ర విభాగాల ఎన్నికలు పెండింగ్‌లో ఉండటం కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. బీజేపీ రాజ్యాంగం ప్రకారం సగానికి సగం రాష్ట్ర విభాగాలకు ఎన్నికలు జరక్క ముందే జాతీయ అధ్యక్షుడి ఎన్నికలు చేపట్టరాదు. ప్రస్తుతం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకుగాను 12 చోట్ల ఎన్నికలు పూర్తయ్యాయి. రాబోయే కొద్దివారాల్లో ఆరు రాష్ట్రాల్లో బీజేపీ ఎన్నికలు నిర్వహించే వీలుంది. ఆ తర్వాత పార్టీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు. కాగా ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 2019 జూన్ 17న పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టి 2020 జనవరి 20 వరకు కొనసాగారు. 2020 జనవరి 20న పార్టీ 11వ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు. బీజేపీ తొలి అధ్యక్షుడిగా అటల్ బిహారీ వాజ్‌పేయి 1980 నుంచి 1986 వరకు పనిచేశారు. లాల్ కృష్ణ అద్వాణి పలుమార్లు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1986-1990, 1993-1998, 2004-2005 వరకు ఆయన ఆ పదవీ బాధ్యతలు నిర్వహించారు. మురళీ మనోహర్ జోషి 1991 నుంచి 1993 వరకు, కుషబావు థాకరే 1998 నుంచి 2000 వరకు, బంగారు లక్ష్మణ్ 2000 నుంచి 2001 వరకు, కె జానాకృష్ణమూర్తి 2001 నుంచి 2002 వరకు, ఎం వెంకయ్యనాయుడు 2002 నుంచి 2004 వరకు, రాజ్‌నాథ్ సింగ్ 2005 నుంచి 2009 వరకు, 2013 నుంచి 2014 వరకు, నితిన్ గడ్కరి 2010 నుంచి 2013 వరకు, అమిత్‌షా 2014 నుంరి 2017 వరకు, 2017 నుంచి 2020 వరకు అధ్యక్షులుగా పనిచేశారు.

# ఆ విషయం నిరూపించాలి.. రేవంత్‌కు కిషన్‌రెడ్డి మాస్ సవాల్

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా విమర్శలు చేయడం వల్లనే తాను గట్టిగా రిప్లై ఇవ్వాల్సి వస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ పదవుల కోసం పాకులాడలేదని స్పష్టం చేశారు. దేశం మీద భక్తితో జెండా మీద గౌరవంతో బీజేపీలో మాములు కార్యకర్తగా వచ్చి ఈ స్థాయికి వచ్చానని అన్నారు. కేంద్రమంత్రి హోదాలో ఉన్న తనను పట్టుకొని తెలంగాణకు అడ్డుపడ్డ వ్యక్తి అంటూ మాట్లాడటం రేవంత్ దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇవాళ(మంగళవారం) ఏబీఎన్‌తో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే తాను ఎప్పుడు ఎక్కడ తెలంగాణకు అడ్డుపడ్డానో రుజువు చేయాలని సవాల్ విసిరారు. పదవుల కోసం పార్టీలు మారి కాళ్లు పట్టుకొనే వాడిని తాను కాదని తేల్చిచెప్పారు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉంది.. ఆయన ఎలాంటి విచారణ చేస్తారో చేసి తమకు అప్పగించాలని కిషన్ రెడ్డి అన్నారు.

### కాంగ్రెస్ ఓడిపోతే రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా: మెదక్ ఎంపీ రఘునందన్ రావు

సిద్దిపేట : ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే రాజీనామాకు రేవంత్ రెడ్డి సిద్ధమా అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాస్ సవాల్ విసిరారు. పనిచేశా.. ఓటు వేయమంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను తన పాలనకు రెఫరెండంగా తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఇవాళ(మంగళవారం) ఏబీఎన్‌తో రఘునందన్ రావు మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలతో తమ ప్రభుత్వానికి వచ్చేది లేదు.. పోయేది లేదు అంటున్న కాంగ్రెస్ నేతలు ఎందుకు పోటీ చేస్తున్నారని నిలదీశారు. ఈ కార్ రేస్ కేసులో నిందితులను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏసీబీ రేవంత్ ప్రభుత్వం కంట్రోల్‌లో పని చేసేదే కదా అరెస్ట్ ఎందుకు చేయించడం లేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు అంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఆధారమైనా చూపించాలని ఛాలెంజ్ చేశారు. పాత సీఎస్ సోమేష్ కుమార్ వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని చెప్పిన వాళ్లు.. ఆయనను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రింగురోడ్డు టోల్ గేట్ కుంభకోణంలో రేవంత్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని రఘునందన్ రావు ప్రశ్నించారు.

### కాంగ్రెస్‌లో బీసీని ఎందుకు సీఎం చేయలేదు..

అంతకుముందు సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్‌లో కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలుపును ఎవరు ఆపలేరని జోస్యం చెప్పారు. ఇద్దరు బీజేపీ అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. మిగతా పార్లమెంట్‌లలో కంటే మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎక్కువ ఓట్లు సాధిస్తామని అన్నారు. గతంలో గెలిచిన నాయకులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ పంచన చేరారు, కానీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని మండిపడ్డారు. ఇతర పార్టీలో నాయకులను కొన్నట్లుగా బీజేపీ పార్టీ నాయకులను కొనలేరని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఉద్ఘాటించారు. బీసీలలో ముస్లింలను రేవంత్ రెడ్డి కలిపారని ఆరోపించారు. నూటికి 55శాతం బీసీలు ఉంటే వారికి ఉన్న వాటా ప్రకారం మంత్రి పదవులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎప్పుడు కూడా బీసీని ఎందుకు సీఎం చేయలేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేంద్రమంత్రి పదవుల్లో బీసీలకు మోదీ పెద్దపీట వేశారని చెప్పారు. ఒక్క మైనార్టీకి కూడా కాంగ్రెస్ మంత్రి పదవి ఇవ్వలేదని అన్నారు. తనకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఇద్దరు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదని చెప్పారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ముందుగా ధామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు నిర్ణయించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

### నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసింది: ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి

నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నిన్నటి సభలో బీజేపీ గెలుస్తుందని చెప్పకనే చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 14నెలల్లోనే ప్రజల విశ్వాసాలను కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. తన కోసం మూడు రోజులు కష్టపడితే తాను ఆరేళ్లు మీ కోసం కష్టపడతా నిరుద్యోగులకు అండగా ఉంటానని మాటిచ్చారు. ఎమ్మెల్సీ జీతం నుంచి వచ్చే డబ్బులను పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి హామీ ఇచ్చారు.

# పథకాల అమలుపై సీఎం కీలక ప్రకటన..

మొదటి పేజి తరువాయి



ఈ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. పథకాన్ని అమలు చేస్తామన్నారు. మే నెలలో ఈ పథకం డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు సీఎం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ. 6000, రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 14 వేలు కలిపి మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతీదీ అమలు చేస్తామని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను పెంచామన్నారు. సాధారణ పింఛన్‌ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. రూ. 33 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక.. అన్న క్యాంటిన్లు మూసేశారని.. ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93 లక్షల మందికి దీపం 2 అందు తోందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బడులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు రూ. 20 వేలు ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం వారికి హాలిడే ఇస్తామని.. ఆ హాలిడే కంటే ముందుగానే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు.

## వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించారు, వైసీపీ సభ్యుల వ్యాఖ్యలపై మంత్రి లోకేశ్ ఫైర్

మొదటి పేజి తరువాయి



తెలుగు ప్రసంగాన్ని చదవమని వైసీపీ సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో కొద్దిసేపు సభలో వాగ్వాదం జరిగింది. అనంతరం మంత్రి లోకేశ్ తెలుగులో చదివి సమాధానం ఇచ్చారు.

### గవర్నర్ ప్రసంగంపై

గవర్నర్ ప్రసంగం తెలుగు, ఇంగ్లీష్‌లో ప్రచురణల మధ్య తేడా ఉందంటూ వైసీపీ సభ్యులు ప్రశ్నించారు. దీంతో మండలిలో గందరగోళం నెలకొంది. గవర్నర్ తో అబద్దాలు చెప్పించారని, ప్రజలను ఇబ్బంది పెడుతూ సుపరిపాలన అంటున్నారని వైసీపీ ఎమ్మెల్సీ కల్యాణి ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగంలో నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని స్పష్టంగా ఉందని వైసీపీ ఎమ్మెల్సీ కల్యాణి అన్నారు. దీనిపై మంత్రి లోకేష్ సమాధానమిస్తూ...తాము ఉద్యోగాలు ఇచ్చామని ఎక్కడా చెప్పలేదన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించామనే చెప్పామన్నారు. నియమించామని చెప్పలేదని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు అవాస్తవాలు మాట్లాడాలన్నారన్నారు. ఇంగ్లీష్ మీడియం కావాలని అంటున్న వైసీపీ సభ్యులకు...ఇంగ్లీష్‌లో సమాధానం చెప్తే ఇబ్బంది అంటారని మంత్రి అన్నారు. గవర్నర్ ప్రసంగం తెలుగు అనువాదంలో తేడా ఉందని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. తప్పుంటే మార్చుకుంటామని చెప్పండని పేర్కొన్నారు.

### వీసీలపై వాడీవేడి చర్చ

వైసీపీ ఎమ్మెల్సీ కల్యాణ్ మాట్లాడుతూ... ప్రజలను ఇబ్బంది పెడుతూ సుపరిపాలన అంటున్నారని, వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించారని అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేకపోతే కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం లేదని అంటున్నారని, నిధులు ఎందుకు రావడంలేదని ప్రశ్నించారు. దీనిపై మంత్రి లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇష్టం వచ్చినట్టు విమర్శలు చేయడం కాదు. వీసీలకు ఎవరు ఫోన్ చేసి రాజీనామా చేయమని బెదిరించారో చెప్పండి. ఛాలెంజ్ చేసి అడుగుతున్నా.. విపక్ష సభ్యులు గవర్నర్ అవమానించేలా మాట్లాడుతున్నారు. మాటలు చెప్పడం కాదు, ఆధారాలు ఇవ్వండి. మీకు ఛాలెంజ్ చేసి చెప్తున్నా.. మీరు ఆధారాలిస్తే ఇప్పటికిప్పుడు ఎంక్వయిరీకి ఆదేశిస్తా" అని లోకేశ్ అన్నారు.

### రాష్ట్ర ప్రయోజనా కోసం ఎన్డీయే మద్దతు

"రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఎన్నికల ముందే ఎన్డీయేకు మద్దతు తెలిపాం. మేం పదవులు ఏమీ కోరలేదు. రాష్ట్రానికి నిధులివ్వాలని అడిగాం. మా పైనే కేంద్ర ప్రభుత్వం ఆధారపడినట్లు మేము చెప్పినట్లు వక్రీకరిస్తున్నారు. టీడీపీ, జనసేన రెండూ కలిసి ఎన్డీయేకు మద్దతు తెలిపాయి. రైల్వే జోన్ తెచ్చాం, విశాఖ ఉక్కుని కాపాడాం, అమరావతి, పోలవరానికి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చాం

# ఢిల్లీ మద్యం పాలసీతో రూ.2 వేల కోట్ల నష్టం..

మొదటి పేజి తరువాయి



తాజాగా బీజేపీ ప్రభుత్వం దీనిని అసెంబ్లీ ముందుంచింది. నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదని, ఫిర్యాదులు వచ్చినా బిడ్డింగును అనుమతించారని కాగ్ ఆరోపించింది. ఉల్లంఘనలపై జరిమానా విధించలేదని, పాలసీ రూపకల్పనలో పారదర్శకత పాటించకపోవడం వంటి చోటుచేసుకున్నాయని కాగ్ తూర్పారబట్టింది. ఢిల్లీ కొత్త మద్యం విధానం కారణంగా ప్రభుత్వం రూ.941.53 కోట్ల ఆదాయం కోల్పోయిందని కాగ్ తన నివేదికలో పేర్కొంది. అలాగే, లైసెన్సు ఫీజుల కింద మరో రూ.890.15 కోట్లు నష్టపోయినట్టు తెలిపింది. అంతేకాదు, లైసెన్సుదారులకు మినహాయింపుల రూపంలో మరో రూ.144 కోట్ల పోగొట్టుకోవాల్సి వచ్చిందని వివరించింది. మొత్తంగా ఈ పాలసీ వల్ల రూ.2002.68 కోట్ల మేర ప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోయిందని కాగ్ దర్యాప్తులో వెల్లడైనట్టు నివేదిక స్పష్టం చేసింది.కాగా, కేజ్రీవాల్ సర్కారు 2021లో తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీపై అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఆప్ ప్రభుత్వం దీనిని వెనక్కి తీసుకుంది. లెఫ్టినెంట్ గవర్నర్ ఫిర్యాదుతో ఈ వ్యవహారంపై ఈడీ, సీబీఐ రంగంలోకి దిగాయి. కేసులు నమోదుచేసి దర్యాప్తులో భాగంగా అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా పలువురి నేతలను అరెస్ట్ చేశాయి. సౌత్ గ్రూప్‌కి లబ్ది చేకూర్చేలా నిబంధనలు తీసుకొచ్చి, క్విడ్ ప్రోకోకు పాల్పడ్డారనీ, ఈ వ్యవహారంలో వచ్చిన రూ.100 కోట్లను గోవా ఎన్నికల కోసం ఆప్ ఖర్చుచేసిందనేది ప్రధాన ఆరోపణ. మద్యం కుంభకోణం కేసులో జైలుకెళ్లిన కేజ్రీవాల్, సిసోడియాలు బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే. మరోవైపు, కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అసెంబ్లీ సమావేశాల తొలిరోజే అధికార బీజేపీ, ప్రతిపక్ష ఆప్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఇప్పటికే అసెంబ్లీలో అంబేద్కర్, భగత్ సింగ్ ఫోటోలను తొలగించారని ఆప్ ఆరోపిస్తోందది. ఈ క్రమంలో మొదటి రోజు లెఫ్టినెంట్ గవర్నర్ ప్రసంగాన్ని ఆప్ ఎమ్మెల్యేలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేస్తూ ఆటంకం కల్పించారు. దీంతో 15 మంది ఆప్ ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు.

# డక్కిలి ఎంపీడీవో ఆఫీస్ నందు బీసీ కార్పొరేషన్ లోన్లు దరఖాస్తులు పరిశీలించిన బ్యాంక్ మేనేజర్లు




వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ - వి.సీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): డక్కిలి ఎంపీడీవో కార్యాలయం నందు బీసీ కార్పొరేషన్ లోన్లు దరఖాస్తు చేసుకున్న వాళ్లను మంగళవారం ఆయా బ్యాంకుల మేనేజర్లు పత్రాలు పరిశీలించారు అనంతరం డక్కిలి స్థానిక ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఏ ఏ బ్యాంకుకు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారని మీడియాకు వివరించారు డక్కిలి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ కు 121 వెంకటగిరి స్టేట్ బ్యాంకు 22 పంజాబ్ నేషనల్ బ్యాంకు కు 46 యూనియన్ బ్యాంక్ 25 కెనరా బ్యాంక్ 7 మొత్తం 221 మంది అప్లై చేసుకున్నారు ద్వారా వెనుకబడిన కులాల అభ్యున్నతి, ఆర్థిక పురోభివృద్ధి దిశగా ఏపీ ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్న సంగతి తెలిసిందేఅని వివిధ సామాజికవర్గాల కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. వాటి ద్వారా వారికి ఆర్థికంగా చేయూత అందించి స్వయం ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగానే వెనుకబడిన తరగతులకు చెందిన వారికి, అగ్రవర్ణాల పేదలకు (ఈడబ్ల్యూఎస్ వర్గాలు) బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి కల్పించనున్నారు. బీసీ వర్గాల సేవా సహకార సంస్థ ద్వారా వెనుకబడిన తరగతుల వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకు లింకేజీతో రాయితీ రుణాలు అందిస్తున్నారు. ఈ సబ్సిడీ రుణాల ద్వారా వారు స్వయం ఉపాధి పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది ఈ మేరకు ఆయా పంచాయితీలలో వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ దరఖాస్తులు ఆహ్వానించింది ఇక ఈ విధానంలో ప్రభుత్వం అమలు చేస్తోంది. ఒకటో శ్లాబ్ కింద యూనిట్ విలువ రెండు లక్షల లోపు ఉంటుంది. ఇందులో 75 వేల వరకూ సబ్సిడీ ఇస్తారు. రెండో శ్లాబులో యూనిట్ విలువ రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకూ ఉంటుంది. ఇందులో రూ.1.25 లక్షలు రాయితీ ఇస్తారు. ఇక మూడో శ్లాబులో యూనిట్ విలువ మూడు లక్షల రూపాయల నుంచి ఐదు లక్షల రూపాయల వరకూ ఉంటుంది. ఇందులో రూ.2 లక్షల వరకూ ప్రభుత్వం రాయితీ ఇస్తుంది.ఇక డీ- ఫార్మసీ, బీ- ఫార్మసీ వంటి కోర్సులు చేసిన నిరుద్యోగ బీసీ యువతకు జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి రుణాలు అందిస్తున్నారు. ఒక్కో యూనిట్‌కు రూ.8 లక్షల వరకూ ఖర్చుకానుండగా.. అందులో 50 శాతం అంటే రూ. 4 లక్షలు రాయితీ ఇస్తారు. మిగతా రూ.4 లక్షలు బ్యాంకు రుణంగా ఇవ్వనున్నారు. అలాగే అగ్రవర్ణ పేదలకు (ఈబీసీలు) అంటే కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్యవైశ్య సంఘాలకు కూడా స్వయం ఉపాధి పథకాలు అందిస్తున్నారు. ఇందులోనూ 50 శాతం ప్రభుత్వం రాయితీ అందిస్తుందినీ స్థానిక ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి వివరించారు డక్కిలి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రవి మీడియాతో మాట్లాడుతూ ఈరోజు ఎంపీడీవో కార్యాలయం నందు బీసీ కార్పొరేషన్ తరపున ఇంటర్వ్యూ నిర్వహించటం జరిగింది 121 మంది అప్లికేషన్లు ఇచ్చారని అందులో హాజరు అయిన వాళ్ళు 70 మంది అటెండ్ అయ్యారని మిగిలిన 51 మంది హాజరు కాలేదు అని కాబట్టి ఈ 70 మందిలో ఉన్న వాళ్ళనే ఎవరికైతే లోనుకు ఇవ్వగలము బ్యాంకు తరపున బేస్ చేసుకుని సిబిల్ స్కోర్ పరిశీలించి ముందుగా ఏదైనా లోన్లు తీసుకొని ఉన్నారా లేరా పరిశీలించి లోన్లు మంజూరు చేస్తామని అన్నారు.

# విస్తృతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం పాకలపాటి రఘువర్మకు మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన



మధురవాడ, శుభోదయం న్యూస్ : ఈరోజు భీమిలి నియోజకవర్గం 5వ వార్డ్ లో గౌరవ శాసనసభ్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు ఆదేశాల ప్రకారం యువ నాయకులు గంటా రవితేజ సారధ్యం లో వార్డు క్లస్టర్ ఇంచార్జ్ మొల్లి లక్ష్మణ రావు, వార్డ్ అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ ఆధ్వర్యంలో టిడిపి, జనసేన పార్టీలు



బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకి మొదటి ప్రాధాన్యత ఓటు వేయమని కార్పెంటర్స్ కాలనీ శ్రీ విద్యా స్కూల్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్, ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో గల ఉపాధ్యాయులను అభ్యర్థించడం జరిగింది. అనంతరం 5,6,7 వార్డుల టిడిపి నాయకులు చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల ఉపాధ్యాయులందరినీ కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో




టిడిపి రాష్ట్ర నాయకులు మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకటరావు,పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాసి అప్పలరాజు, 5 6 వార్డ్ ల అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ, దాసరి శ్రీనివాసరావు, బోయి శ్రీను, జనసేన పార్టీ అధ్యక్షులు దేవర శివ, బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను, మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, కానూరి అచ్యుతరావు, పోలిశెట్టి నాగేశ్వరరావు, లోడగల జానకిరామ్, టిడిపి యువత అధ్యక్షులు కొండపు రాజు, నక్క రమణ, పాఠశాల కమిటీ సభ్యులు అచ్యుతరావు, నాగోతి అప్పలరాజు, సూర్య, జనసేన నాయకులు సతీష్, శ్రీను, టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం



బిట్రగుంట, శుభోదయం న్యూస్ : బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఈనెల18నుండి 25వరకుఅంగన్వాడికార్యకర్తలకు నిర్వహిస్తున్నజ్ఞానజ్యోతిశిక్షణ తరగతులు మంగళవారంతోముగిశాయి. శిక్షణపొందినఅంగన్వాడీకార్యకర్తలుఆరురోజులపాటు తీసుకున్నశిక్షణ,వారికిఏవిధంగా ఉపయోగపడుతుందోవివరిస్తూ అంగన్వాడికేంద్రాలలోనిపిల్లలకు ఆటపాటలతోకూడినవిద్యను అందించవలసిఉంటుంది.ఈ సందర్భంగామండలవిద్యాశాఖ అధికారి నరసింహరావు ,మాట్లాడుతూఆరురోజులపాటు శిక్షణలోఅంగన్వాడీవర్కర్లకుప్రీ స్కూల్ కుసంబంధించినశిక్షణఇవ్వడం జరిగిందని.అయితేకొన్ని అంశాలనుక్షేత్రస్థాయిలోచేసి చూపించలేకపోయామన్నారు. స్థానికంగాఉన్నవాతావరణ పరిస్థితులనుబట్టి అంగన్వాడీ వర్కర్లువిద్యార్థులకువిద్యాబోధన చేయాల్సిఉంటుందన్నారు.



పైకార్యక్రమంలోకావలిఐ.సి.డి.యస్ అదనపుసిడిపిఒ,శిక్షణాకార్యక్రమం కె.ఆర్.పి,శారద, డీ.ఆర్.పిలు రవి,కిశోర్,విజయఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులుగంగాధర్,రవీంద్రనాథ్ ఠాగూర్, ఐసిడిఎస్ విస్తరణాధికారులుకె.కోటేశ్వరి,సుభాషిణి,సుప్రజ,బోగోలు,జక్కెపల్లిగూడూరు,జువ్వలదిన్నె,ముంగమూరుఅంగన్వాడీకార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# శివ భక్తుల పెన్నిధి.. సత్రశాల సన్నిధి కాకులు వాలని క్షేత్రంగా ప్రసిద్ధి



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : మహర్షులు యజ్ఞయాగాదులు చేస్తూ ఈశ్వర ఆరాధన చేసిన ప్రాంతం, మల్లీశ్వర లింగాన్ని విశ్వామిత్రుడు ప్రతిష్ఠించిన క్షేత్రంగా భాసిల్లుతున్న ప్రాచీన శైవక్షేత్రం సత్రశాల సన్నిధి శివ భక్తులకు ఎంతో మహిమాన్వితమైంది. క్షేత్రంలోని పురాతన గంగ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని క్రీస్తు శకం 124 లో కాకతీయులకు సామంతుడైన అంబదేవుడు నిర్మించాడని ఎక్కడ దొరికిన శాసనాల ఆధారాలను బట్టి తెలుస్తోంది. సత్రశాల క్షేత్రంలో భ్రమరాంబిక, మల్లికార్జునుడు ఆలయాలతో పాటు కుమారస్వామి, వెంకటేశ్వర స్వామి, కాశీ అన్నపూర్ణ, విశ్వేశ్వరుడు, కాలభైరవుడు, చీకటి మల్లయ్య స్వామి, బ్రహ్మదేవుడు, ఆంజనేయస్వామి, అమరలింగేశ్వరుడు, సంతాన మల్లికార్జునుడు, చెన్నకేశవ స్వామి, ఉత్తరేశ్వర స్వామి వంటి ప్రాచీన శివాలయాలు ఉన్నాయి. కృష్ణా పుష్కరాలు, కార్తీక మాసం, మహాశివరాత్రి పర్వదినాల్లో భక్తులు క్షేత్రానికి విశేషంగా తరలివచ్చి స్వామివారిని



దర్శించుకుంటారు. స్థల పురాణం ప్రకారం బ్రహ్మర్షి విశ్వామిత్రుడు శపించినందున ఈ క్షేత్ర ప్రాంగణంలో కాకులు నేటికీ వాలకుండటం విశిష్టత. క్షేత్రంలో అన్ని కులముల వారికి సత్రాలు ఉండడంతో యాత్రికులకు వసతి, భోజన సదుపాయాలు నిర్వాహకులు కల్పిస్తున్నారు. శివరాత్రి ఉత్సవాలకు క్షేత్రానికి భక్తుల రాక అధికంగా ఉంటుంది. పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు శివరాత్రి రోజున ప్రభలు కట్టుకుని ఇక్కడికి వచ్చి జాగరణ చేస్తారు. ఈ సందర్భంగా ఇక్కడ నిర్వహించే సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తాయి. అంతేగాక ఆలయం పవిత్ర కృష్ణానది తీరం ఒడ్డున ఉండటంతో ఆహ్లాదకర వాతావరణాన్ని భక్తులు, యాత్రికులు ఆస్వాదిస్తారు.క్షేత్ర దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మాచర్ల డిపో ఆర్టీసీ వివిధ ప్రాంతాల నుంచి 30 బస్సులు నడపనుంది.

## కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించాలి

## జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ న్నారాయణ




బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) ఫిబ్రవరి25: బాపట్ల పట్టణం బాపట్లనియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ న్నారాయణ మాట్లాడుతూ కృష్ణ ఉమ్మడి గుంటూరు జిల్లాల పట్టబుద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారికి మద్దతిస్తూ వారిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని మాట్లాడారు. ఆలపాటి రాజా గారి గెలుపె లక్ష్యంగా మనందరం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు దాసరి యేసుబాబు పిట్లవాని పాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బ్యాగ్ (దాదా) ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు మరియు బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ సభ్యురాలు అగిశెట్టి విజయ మాధురి లీగల్ సెల్ కత్తి నాగలక్ష్మి కొక్కిరాల రాజేంద్ర షేక్ కరీముల్లా జిడుగు రాజేష్ కుమార్ ఆగిశెట్టి శ్రీకాంత్ ఆకుల కోటేశ్వరరావు చర్లపల్లి ఏసోబు నాయుడు ఆనంద్ సయ్యద్ అన్సారి షేక్ రఫీ నామన శ్యామ్ కుమార్ గంట నాగమల్లేశ్వరరావు సయ్యారం వంశీ కిరణ్ సిహెచ్ సత్యనారాయణ సిహెచ్ సాయి మురళి మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహాశివరాత్రి సందర్భంగా శ్రీ ప్రసన్న కాలభైరవ దేవాలయంలో జగనన్న విశేష పూజలు!



టంగుటూరు మండల రిపోర్టర్:- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్):- జరుగుమల్లి మండలం బిట్రగుంట గ్రామంలో నేడు మహాశివరాత్రి సందర్భంగా శ్రీ ప్రసన్న కాలభైరవ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ సభ్యులు బి ఆంజనేయులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటలనుండి భక్తులచే స్వయంగా శ్రీ ప్రసన్న కాలభైరవునికి జలాభిషేకం జరిపించబడునని, ఉదయం 9 గంటలకు శాంతి హెూమం, మహా పూర్ణాహుతి, ఉదయం 10 గంటలకు అఖండ అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా ఈ కార్యక్రమాలన్నీ ఆలయ ట్రస్ట్ చైర్మన్ పాపిశెట్టి రామ్మోహన్ రావు (తమిళనాడు ప్రభుత్వ మాజీ సిఎస్), పాపిశెట్టి శ్రీనివాసరావు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆంజనేయులు తెలిపారు. కనుక భక్తులు విరివిగా పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసింది కోరుతున్నామన్నారు.

# నేడు పసుపుదురు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరగనున్న ప్రత్యేక పూజలు!



టంగుటూరు మండల రిపోర్టర్:- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- టంగుటూరు మండల పరిధిలోని పసుపుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నేడు (బుధవారం) మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు హరిబాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 7 గంటలకు గణపతి పూజ, ఉదయం 8 గంటలకు రుద్రాభిషేకం, ఉదయం 9 గంటలకు స్వామివారి కల్యాణ మహెూత్సవం, మధ్యాహ్నం ఒంటి గంటకు తీర్థప్రసాదాలు, అన్న సంతర్పణ జరుగుతుందన్నారు. రాత్రి 7 గంటలకు అన్న సంతర్పణ, 8 గంటలకు బాబి ఈవెంట్స్ నెల్లూరు వారిచే గొప్ప పాట కచేరి నిర్వహించడం జరుగుతుందన్నారు. తదనంతరం రాత్రి 12 గంటలకు భక్తుల గోత్ర నామములతో రుద్రాభిషేకం జరుగుతుందన్నారు. కనుక విరివిగా భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలు పొందాలని కోరుతున్నామన్నారు.



# : షేక్ పెద్ద మౌలాలి భౌతిక కాయానికి నివాళులర్పించిన ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): సీయస్ పురం మండలం ఉప్పలపాడు పంచాయతీకి చెందిన షేక్ పెద్ద మౌలాలి అనారోగ్యం కారణంగా మరణించారు.. విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ గారు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆయన పవిత్ర



ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించిన్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,సర్పంచ్ ప్రవీణ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,భైరవకోన మాజీ ట్రస్ట్ చైర్మన్ సిద్దు వెంకటరెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం,పాలగుళ్ల రత్నారెడ్డి, పాలగుళ్ల నామాలరెడ్డి,జాన్సన్,షేక్ నాయబ్ రసూల్,మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, ఈర్ల శ్రీను, మోటు, కంటూ కేశవ తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి నియోజకవర్గం ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని కనిగిరి నియోజకవర్గం ప్రజలకు, వైసీపీ నాయకులకు , కార్యకర్తలకు ముందుగా కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆ పార్వతీ పరమేశ్వరుల దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.

# ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణా శిబిరము




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్) :- రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలకు 120 రోజుల వృత్యాంతర శిక్షణలో భాగంగా సింగరాయకొండ మండలం బాలికల ఉన్నత పాఠశాలలో జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం ఆరు రోజులు పాటు దిగ్విజయంగా నిర్వహించారు.ఈ ఆరవ రోజు శిక్షణ కార్యక్రమంలో పిల్లల మేధోభివృద్ధి, సామాజిక భావోద్యేగం, భాష మరియు అక్షరాస్యత అభివృద్ధి అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. అగ్రిబోయిన రాంబాబు, కీర్తి శ్రీనివాసులు, అంగన్వాడి సూపర్వైజర్లు రిజ్వాన, సైదాబీలు రిసోర్స్ పర్సన్స్ గా శిక్షణ ఇవ్వగా కోర్స్ డైరెక్టర్లుగా ఎంఈఓ లు ఆవుల శ్రీనివాసరావు,కత్తి



శ్రీనివాసులు,పాఠశాల సహాయకులు రవిచంద్రలు వ్యవహరించారు.సిడిపిఓ మల్లేశ్వరి,ప్రథం శిక్షకులు వెంకటలక్ష్మి పరిశీలకులుగా పాల్గొని తగు సూచనలు సలహాలు ఇచ్చారు.శిక్షణ ముగింపు కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎంఈఓ కోటపాటి నారాయణ హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొని అంగన్వాడీ సిబ్బంది తయారు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పరిశీలించారు. అనంతరం చిన్నారులు అంగన్వాడీ కేంద్రంలో చదువు పూర్తి చేసుకున్న తర్వాత ప్రాథమిక పాఠశాలలోకి ప్రవేశం పొందు సమయంలో జరిపే గ్రాడ్యుయేషన్ డే కొరకు అంగన్వాడి సిబ్బంది తయారు చేసిన టి ఎల్ యం ధరించి శిక్షకులు అలరించారు.

# పాతపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి వీడ్కోలు సభ




కనిగిరి రిపోర్టర్ జి ప్రసాదరావు (శుభోదయం న్యూస్): కనిగిరి మండలం పాతపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ మరియు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావులపల్లి సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకోవాలని మంచి మార్కులు సాధించి మన స్కూలుకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాపిరెడ్డి ఇందిర మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు సూచనలు, సలహాలు, ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలో వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణ తో చదువుకొని, మంచి ర్యాంకులు సాధించాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యందు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు డాన్సులు ఎంతో ఆలరించించాయి.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ టీ మాధవరెడ్డి, రిటైర్డ్ టీచర్ జి.సి హెచ్ కృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు,పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతలు తేవాలి : ఎరిక్షన్ బాబు




ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల ఫేర్ వెల్ మరియు వార్షికోత్సవ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది ఎరిక్షన్ బాబు గారిని ఘన స్వాగతం



పలికారు. అనంతరం ఎరిక్షన్ బాబు గారు మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్నత మార్కులు తెచ్చుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నాణ్యమైన విద్య ప్రమాణాలతో ముందుకువెళుతున్నారని గుర్తుచేశారు. అనంతరం వివిధ రంగాలలో విద్యార్థులకు బహుమతులను ఎరిక్షన్ బాబు గారు అందజేశారు. పాఠశాలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను చెప్పడతానని తెలిపారు.కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, ఎస్సై చౌడయ్య గారు, ప్రధానోపాధ్యాయురాలు రామాదేవి గారు, పాఠశాల చైర్మన్ రసూల్ ఖాన్ గారు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ దోర్నాల రేంజ్ వారు వైద్య శిబిరం, చలివేంద్రం మజ్జిగ పంపిణీ




దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం మహాశివరాత్రి పండుగ సందర్భంగా శ్రీశైలం వెళ్లే శివ స్వాములకు శివ భక్తులకు కాలినడకన వెళ్లే భక్తుల కొరకు దోర్నాల గణపతి చెక్పోస్ట్ వద్ద ప్రాజెక్ట్ టైగర్ మార్కాపురం డివిజన్ రేంజ్ దోర్నాల అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం చలివేంద్రం మజ్జిగ కేంద్రముల ను మంగళవారం దోర్నాల ఫారెస్ట్ రేంజ్ అధికారి జీవన్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి జీవన్ కుమార్ మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగ సందర్భంగా శ్రీశైలంలో జరిగే బ్రహ్మోత్సవాలకు వెళుతున్న శివ



స్వాములకు, భక్తులకు,పా దచారులకు ఉచిత వైద్య శిబిరమును చలివేంద్రమును మజ్జిగను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రతి ఒక్కరూ మందులను మజ్జిగను త్రాగునీరును ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ ఎం విశాఖ బాబు, మరియు గణపతి చెక్పోస్ట్ ఫారెస్ట్ సిబ్బంది చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రశాంతి ఏఎన్ఎం నర్సులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారికి మహాశివరాత్రి ఎంతో ప్రాముఖ్యమైనదని,శివపార్వతుల వివాహం జరిగిన రోజు మహాశివరాత్రి అని, పరమశివుడు కైలాస పర్వతంతో ఒకటై పరిపూర్ణ నిశ్చలత్వంతో పర్వతంలా మారిన రోజు అని, మహాశివరాత్రి రోజున శైవ క్షేత్రాలు శివనామస్మరణంతో మారుమ్రోగుతాయని, భైరవకోన, మిట్టపాలెం నారాయణస్వామి, నియోజకవర్గంలోని శివాలయాలలో భక్తులు శివపార్వతులను దర్శించుకుని పార్వతీ పరమేశ్వరుల కృపకు పాత్రులు కాగలరని దారపనేని ఆకాంక్షించారు.

## స్వయంకృషి సేవ సంస్థ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి అందజేయడం అభినందనీయం ఎంపిడిఓ రంగ సుబ్బరాయుడు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : స్వయంకృషి సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, సమకూర్చిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం ప్రిన్సిపాల్ షేక్ రేష్మ అధ్యక్షతన పరీక్షా సామాగ్రి ప్యాడ్లు, పెన్నులు అందజేయడం అభినందనీయమని ఎంపిడిఓ రంగ సుబ్బరాయుడు అన్నారు. సందర్భంగా ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమ అభివృద్ధికి విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి విద్యార్థుల సంక్షేమానికి పలు పథకాలు ప్రవేశ పెట్టిందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉపాధ్యాయులకు,



తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరారు. దేశ భవిష్యత్తు నేటి విద్యార్థులు చేతుల్లోనే ఉందని వారు ఉత్తమ పౌరులుగా తయారై దేశ అభ్యున్నతికి పాటుపడాలన్నారు. స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ప్రస్తుత%శీ% ప్రపంచాన్ని వేధిస్తున్న ప్రధాన సమస్య అయిన వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి దాన్ని పెంచాలని దీనిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యాభివృద్ధికి, మరియు నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాయబ్ రసూల్ ను అభినందించినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం వెళ్లే భక్తులకు అఖిల భారత రెడ్ల సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం శ్రీశైలం రోడ్ లోని నీలంపాటి అమ్మవారి కి ఎదురుగా తూర్పు వైపున అఖిలభారత రెడ్ల సేవా సంఘం ఆధ్వర్యంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా శ్రీశైలం వెళ్లే భక్తులకు శివ స్వాములకు పా దచారు లకు భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన%శీ% కార్యక్రమంలో పెద్ద దోర్నాల ఎస్సై వి మహేష్ అఖిలభారత రెడ్ల సేవా సంఘం నాయకులు కార్యకర్తలు పార్వతి పరమేశ్వరులకు మంగళవారం పూజ నిర్వహించి. భక్తులకు స్వయముగా అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వి మహేష్ మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగ సందర్భంగా శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు వెళ్లే భక్తులకు శివ స్వాములకు కాలినడకన వెళ్లే భక్తులకు అఖిలభారత



రెడ్ల సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమణారెడ్డి మాజీ జెడ్పిటిసి అమిరెడ్డి రామిరెడ్డి గంటా వెంకట రమణారెడ్డి గంటా గురవారెడ్డి బట్టు సుధాకర్ రెడ్డి ఎక్కంటీ మల్లారెడ్డి ఎక్కంటి కృష్ణారెడ్డి బట్టు రమణారెడ్డి బొచ్చు వీరారెడ్డి బొచ్చు భాస్కర్ రెడ్డి తిరుమలరెడ్డి జగదీశ్వర్ రెడ్డి మూల నాగేంద్ర రెడ్డి కొప్పుల సుబ్బారెడ్డి దండ వెంకటేశ్వర రెడ్డి జి లాల్ నాయక్ గాదే అంజిరెడ్డి గోల్మారి అల్లూరి రెడ్డి ఎస్ సతీష్ రెడ్డి ఎస్ కే వలి జి గాలి రెడ్డి కందుల కాశిరెడ్డి చిట్యాల రామకృష్ణారెడ్డి తదితర గ్రామాల నుండి రెడ్ల సోదరులు శివ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరికుంటపాడు మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన చంద్ర



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపి, పార్వతీ పరమేశ్వరుల చల్లని దీవెనలు అందరిపై మెండుగా కురిసి ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు వరికుంటపాడు మండల టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు అన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ తెలగ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



దోర్నాల మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం లో శ్రీశైలం రోడ్డులో శ్రీకృష్ణ దేవరాయ కాపు, బలిజ, తెలగ సంఘం ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వెళ్లే భక్తులకు 25-2-25, న ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో యర్రగొండపాలెం



నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కే మురళి, పాండు, అలాగే తెలుగుదేశం పార్టీ టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి , దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మాబు, కొప్పుల సుబ్బారెడ్డి,టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు...

## పామూరు మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన శంషూర్



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపి, పార్వతీ పరమేశ్వరుల చల్లని దీవెనలు అందరిపై మెండుగా కురిసి ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు సీనియర్ రాజకీయ నాయకులు సేవా తత్పరులు షేక్ షంషూర్ అన్నారు.

## శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా, దోర్నాల మండలం లో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీశైలం వెళ్లే శివ స్వాములకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం బందారు సుబ్బ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బొగ్గరపు మణికంఠ శేఖర్. మనీ ఈశ్వర్. రావిక్రింది రామారావు పరుచూరి హరిబాబు సిహెచ్ వేణు సిహెచ్ చిట్టి పాల్గొన్నారు

## పామూరు మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మల్లెబోయిన బాల బ్రహ్మయ్య



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపి, పార్వతీ పరమేశ్వరుల చల్లని దీవెనలు అందరిపై మెండుగా కురిసి ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు తిరగలదిన్నె సీనియర్ టిడిపి నాయకులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య అన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాదరావు (శుభోదయం న్యూస్): రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సుధీర్ బాబుకోరారు. స్థానిక ప్రవేట్ వైద్యశాలలో మహిళకు స్నేహ హస్తం ఆధ్వర్యంలో దాత అశోక్ రక్తదానం చేశారు. యువతీ యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా సుధీర్ బాబు కోరారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు, ఇతర అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతోమంది మృతి చెందుతున్నారని, 18 సంవత్సరాలు నిండిన యువత రక్తదానంపై ఆపోహలు వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యక రమైన జీవనం సాగించవచ్చునని అలాగే అన్నిటికంటే ముఖ్యంగా రక్తం అందించి ఒక నిండు ప్రాణం కాపాడటానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా ప్రాణదాతలు కావాలని, ప్రతిరోజు ఎంతోమంది క్షతగాత్రులు, గర్భిణీలు, రక్తహీనత ఉన్నవాళ్లు తల సేమియా పిల్లలు రక్తం కోసం ఎదురుచూస్తూ ఉండటాన్ని మనం గమనిస్తూనే ఉన్నాము అందులో స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ భాగస్వామ్యం తో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట సభ్యులు రక్తదానం చేయడం జరుగుతుందని రక్తదానం చేసిన ప్రతి స్నేహ హస్తం కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ ఈరోజు అవసరమై సకాలంలో రక్తమందించి ప్రాణాలు కాపాడిన అశోక్ కు ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలిపారు.

# కనిగిరి నియోజకవర్గంలో పర్యటించనున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): వైసీపీ ఒంగోలు పార్లమెంటరీ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బుధవారం శివరాత్రి సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో పర్యటించనున్నారు.కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ తో కలిసి మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం, భైరవకోన, నందన మారెళ్ళ, అనుమల కొండ పలు శైవ క్షేత్రాలను దర్శించనున్నారు.

## లడ్డు ప్రసాదం, తినుబండారాల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిదేవరాజ్



బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్): బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండల పరిధిలోని గోవాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వరస్వామి ఆలయం వద్ద ఈనెల 26న జరుగు మహాశివరాత్రి ఉత్సవం పురస్కరించుకుని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన హొటల్లోని తినుబండారాల దుకాణాలు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి,కే.దేవరాజ్ మంగళవారం తనిఖీ చేశారు.ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న లడ్డు ప్రసాదం, పులిహోరలను తనిఖీ చేసి తయారు చేసే విధానాన్ని పరిశీలించి తగు సూచనలు సలహాలిచ్చారు. తిరుణాలలో ఏర్పాటుచేసిన స్వీట్ షాప్ లను పరిశీలించి స్వీట్ల లో కలర్స్ వేయరాదని , వాడిన ఆయిల్ మరల వాడకూడదని, నాణ్యమైన,రుచికరమైన పదార్థాలు తయారుచేసి భక్తులకు అందించాలన్నారు. తినుబండారాలపై దుమ్ము,దూళి పడకుండా ప్రజల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటన



బాపట్ల పురపాలక సంఘం: (శుభోదయం న్యూస్): బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలువార్డుల నందు ఈరోజు ఉదయం మునిసిపల్ కమిషనర్ .జి.రఘునాథరెడ్డి పర్యటించారు. తెల్లవారుజామున పటేల్ నగర్ వద్ద పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేసి కార్మికులకు కొన్ని సూచనలు చేశారు. నిర్దేశించిన సమయంలో ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ జరగాలని సమయపాలన పాటించాలని ఆదేశించారు.తడి చెత్త,పొడి చెత్త మరియు హానికర వ్యర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి హోమ్ కంపోస్టింగ్ విధానం అమలు పరచాలని తెలియజేసారు.ప్లాస్టిక్ కవర్ లు ఉపయోగించకుండా పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.సోర్స్ సెగ్రిగేషన్ విషయంలో 100 శాతం బాపట్ల పురపాలక సంఘాన్ని అగ్రగామి అయ్యేలా కృషి చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం శ్రీనివాస్ నగర్ కాలనీ వద్ద పైప్ లైన్ లీకేజీని పరిశీలించి త్వరితగతిన పైపులైను లీకేజీ పనులను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మూర్తి రక్షణ నగర్ మరియు చిన్న యాదవ పాలెం నందు పర్యటించి నీటి సరఫరా విషయమై ప్రజలనే నేరుగా అడిగి వివరాలు తెలుసుకున్నారు.అన్న క్యాంటీన్ ను సందర్శించి పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని,క్యాంటీన్ సిబ్బందికి సూచించారు. క్యాంటీన్ కి వచ్చే ప్రజలకు శుభ్రమైన త్రాగునీరు అందించాలని అన్నారు. అనంతరం విశ్వబ్రాహ్మణ కాలనీ నందుగల పురపాలక సంఘ పార్కును పరిశీలించిన్న ఆయన పార్కు నందు జరుగుచున్న సుందరీకరణ పనుల గురించి ఇంజనీరింగ్ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పార్కు సుందరీకరణ పనులను పూర్తి చేసి పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వారి వెంట అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ .జి.ప్రసాద్ , పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

## మహిళల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



ఒంగోలు, శుభోదయం న్యూస్ : కుటుంబంలో అత్యంత కీలకపాత్ర పోషించే మహిళల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరక్టర్, దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ చెప్పారు. దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇస్లాం పేటలోని కమ్యూనిటీ హాలులో ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మహిళా వైద్య నిపుణులతో పాటుగా వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు, గుండె జబ్బుల పరీక్షలు చేసీ ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలు కూడా ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తగిన శ్రద్ధ చూపెట్టాలని సూచించారు. మహిళలు, పిల్లలలో అధికంగా రక్తహీనత కనిపిస్తుందని, ఇది ఆందోళన కలిగిస్తుందని చెప్పారు. కోవిడ్ తరువాత పరిస్థితులు మారాయని, వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బులు వస్తున్నాయని చెప్పారు. తరచుగా వైద్యులను సంప్రదించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం అన్నారు ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ పేదలు ఉచిత వైద్య శిబిరాలు ఉపయోగించుకోవాలని కోరారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణులు స్నేహ ప్రియ, చిన్న పిల్లల వైద్య నిపుణులు దీప్తి



నల్లూరి, ఎముకలు కీళ్ళ వ్యాధుల నిపుణులు వెంకట రవీంద్రా రెడ్డి, శ్వాసకోశ వ్యాధుల నిపుణులు జహంగీర్ సుల్తాన్, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు కార్తిక్ కామని వైద్య సేవలు అందించగా సూర్యశ్రీ ట్రస్ట్ నిర్వాహకులు సర్దార్, సిపిఐ నాయకులు ఎం ఏ సాలార్, ఎస్డి సర్దార్, కమ్యూనిటీ హాలు సభ్యులు అబ్దుల్ రౌఫ్, ఎన్. శ్రీనివాస రావు, ఖాదర్ బాష, రఫీ, షేక్ కరీముల్లా, సయ్యద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి పట్టుదల విద్యార్థులకు ముఖ్యం పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవం



ఒంగోలు, శుభోదయం న్యూస్ : కృషి పట్టుదల విద్యార్థులకు ముఖ్యమని, చదువు విషయంలో అంకితభావం ముఖ్యమని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల ఫేర్వెల్ ఫంక్షన్ ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఎం. రాధిక అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఒంగోలు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలకు మంచి పేరు ఉందని, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం ఈ పాఠశాలకు గొప్ప వరమని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఇక్కడ విద్యాబోధన జరగటం అభినందనీయం అని పేర్కొన్నారు. , దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టి. వెంకటేశ్వర్ రెడ్డి. స్టాలిన్. నత్తల శ్రీనివాసరావు తో పాటు స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. సభ అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## జ్యోతిర్లింగాల దర్శనంతో పునీతులు కండి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ



శ్రీసత్య సాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్ ): శివరాత్రి సందర్భంగా బ్రహ్మకుమారి ఈశ్వరీయం వారు బుక్కపట్నంలో ఏర్పాటుచేసిన ద్వాదశ జ్యోతిర్లింగాలను భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకుని పునీతులు కావాలని శ్రీసత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. మంగళవారం ఆయన ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం చేసుకున్నారు. బుక్కపట్నం మండల కేంద్రంలో బ్రహ్మకుమారి ఈశ్వరియం వారు మరియు జరామ్ ,గోపి, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ద్వాదశ జ్యోతిర్లింగాలను ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సామకోటి మాట్లాడుతూ ద్వాదశ జ్యోతిర్లింగాలను మనం



దర్శించుకోవాలంటే అనేక ప్రాంతాలకు వెళ్ళవలసి ఉంటుందని ఎంతో శ్రమ, ఖర్చుతోకూడుకొని ఉంటుందని వీటిని తగ్గించి మన వద్దనే ద్వాదశజ్యోతిర్లింగాలను బ్రహ్మకుమారి ఈశ్వరియం వారు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శివరాత్రి పర్వదినం సందర్భంగా జ్యోతిర్లింగాలను దర్శించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి ఈశ్వరియం సిస్టర్స్ పాల్గొన్నారు.

## పాకల లో అంబరాన్ని అంటిన శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ వారి కళ్యాణ మహోత్సవం



సింగరాయకొండ మండలం పాకల గ్రామంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం శివాలయ ప్రాంగణంలో అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరిగింది శివాలయ ప్రాంగణంలోని రాత్రి 8:30 నిమిషాల నుంచి కళ్యాణ్మహోత్సవం గ్రామ పురోహితుడు పాలేటి రాఘవేంద్ర శర్మ చేతుల మీదగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు అనంతరం నాయిబ్రాహ్మణ పేద విద్యార్థులకు నాదస్వరం మరియు డోలు బహుకరణ చేశారు తరువాత 9:30 గొప్ప నాదస్వర కచేరి శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు తరువాత స్వామివారు గ్రామ రథోత్సవం మేళాతాళాలతో మరియు శ్రీరామ కోలాట బృందం కోలాటం సంబరాల మధ్య ఈ కార్యక్రమాన్ని కొత్తకోట వెంకట్రావు శ్రీమతి సుశీల గారి కార్యనిర్వహులుగా ముందుండి నిర్వహించారు

# శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామివారి అష్టోత్తర కలశ స్నపన అభిషేకం వైభవంగా నిర్వహణ




సింగరాయకొండ, మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, పాత సింగరాయకొండలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామివారి అష్టోత్తర కలశ స్నపన అభిషేకం (108 కలశాలతో) మంగళవారం ఉదయం 8:00 గంటలకు భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి



ప్రత్యేక అభిషేకంలో పాల్గొని తీర్థ ప్రసాద స్వీకారం చేశారు. వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య అర్చకులు 108 కలశాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించగా, ఆలయ పరిసరాలు భక్తి భావంతో నిండిపోయాయి.ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి పి. కృష్ణవేణి మాట్లాడుతూ, భక్తుల సహకారంతో ఈ మహోత్సవం విజయవంతంగా పూర్తయిందని, స్వామివారి అనుగ్రహం అందరికీ కలగాలని ఆకాంక్షించారు. భక్తులంతా స్వామివారి తీర్థ ప్రసాద స్వీకారం చేసి, ఆధ్యాత్మిక శాంతిని పొందారని తెలిపారు.దేవస్థానం తరపున మహోత్సవం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన భక్తులు, ఆలయ సిబ్బందికి అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## వరంగల్ మండల వైద్య మిత్రులకు తెలియజేయునది ఏమనగా!



పరకాల నియోజకవర్గం, (శుభోదయం న్యూస్) : సిపిఐ డాక్టర్ నారాయణ సిపిఐ పార్టీ, అసెంబ్లీలో ప్రతిపక్ష నేత. ఈరోజు అబ్బాస్ ఫంక్షన్ హాల్, పోచమ్మ మైదాన్. ఎల్ బి నగర్, సిపిఐ మీటింగ్ కోసం వస్తున్నారు. మన ఆర్ఎంపీల సమస్యలను తెలియజేస్తూ ఒక వినతి పత్రాన్ని ఇవ్వడం కోసం ఈ రోజు మధ్యాహ్నం 12పీఎంకి మన మండలం నుండి వెళ్తున్నాము. కావున మండల సభ్యులు అందరూ అధిక సంఖ్యలో హాజరు కాగలరు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్నందున మన సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం కోసం, సీఎం దృష్టికి తేవడం కోసం, మనకు అనుకూలంగా నిర్ణయం రావడం కోసం, మనకు మద్దతుగా మాట్లాడమని ఈ రోజు కలసి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది.

## తల నీలాల కుంభకోణంతో కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు..



శుభోదయం న్యూస్, వరంగల్:వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ యాకూబ్ షా వలి బాబా దర్గా లో అన్ని వర్గాలకు చెందిన భక్తులు తమ కోరికలు తీర్చాలని ఉద్దేశంతోనే తలనీలాలు సమర్పిస్తే భక్తు సమర్పించిన తలనీలాలను దర్గా అధికారులు కొంతమంది దళారులతో కుమ్ముక్కై తలనీలాలను అమ్మిన వారిపై, కొన్న వారిపై, సంబంధిత అధికారులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, వారి దోపిడీ చేసిన ప్రతి రూపాయిని వాక్ఫ బోర్డుకు తిరిగి చెల్లించాలని ఈరోజు అన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన అన్నారం షరీఫ్ యాకోబు షావలి దర్గకు రాష్ట్రవ్యాప్తంగా కులాలకు మతాలకు అతీతంగా భక్తులు వచ్చి వారి మొక్కుకున్న కోరికలు నెరవేర్చాలనే ఉద్దేశంతో భక్తులు తలనీలాలు సమర్పించడంతో భక్తులు సమర్పించిన తలనీలాలను ప్రభుత్వ నిబంధన ప్రకారం టెండర్ వేసి తలనీలాలను వేలంపాట ద్వారా అమ్మవలసిన దర్గా అధికారులు విధులు నిర్వహిస్తూ దళారులతో కుమ్మక్కై జిల్లా అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే దర్గా అధికారులు దళారులతో కుమ్మక్కై 60 లక్షల రూపాయలను కాజేసిన వారిని ఈ ఆక్రమణకు పాల్పడిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడని పార్టీ పైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఆ వ్యక్తికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వసలహాదారులు శ్రీ హర్కార వేణుగోపాల్ రావు విస్తృత ప్రచారం






గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్)ఉమ్మడి కరీంనగర్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగారామగుండం నియోజకవర్గంలో పట్టుభద్రుల ను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రుల ను గోదావరిఖని కోర్ట్ లో లాయర్లను (బార్ అసోసియేషన్) కలిసి ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నరేందర్ రెడ్డి గారికి వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కౌటం సతీష్, జవ్వాజి శ్రీనివాస్, కిషన్ రావ్ లింగస్వామి, గోసిక ప్రకాష్ , భాను. కాంగ్రెస్ నాయకులు వాజిద్ ఖాన్ రహీమ్ నరేందర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## : ఘనంగా అవతార్ మెహర్ బాబా జన్మదిన వేడుకలు

## ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) స్థానిక అడ్డగుంటపల్లి మంగళవారం రోజున అవతార్ మెహర్ బాబా జన్మదిన వేడుకలు ముందుగా మెహర్ బాబా మందిరమున జెండా ఆవిష్కరించి అక్కడ నుండి కళ్యాణ్ నగర్ లక్ష్మీ నగర్ మేజర్ బస్తి చౌరస్తా వరకు ఊరేగింపు అనంతరం మెహర్ బాబా మందిరం వరకు ఈ ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం బాబా మందిరంలో బాబా చిత్రపటానికి పూలమాలవేసి ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహంకాళి స్వామి హాజరై బాబా చిత్రపటానికి





పూలమాలవేసి జన్మదిన కేకును వారి చేతుల మీదుగా కేక్ కట్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బాల రాజ్ కుమార్, గట్ల రమేష్, ఎండి ముస్తఫా, మిషన్ శెట్టి శ్రీనివాస్, తన్నూరు కైలాసం, కేశెట్టి శ్రీరాములు, చంద్రం సంతోష్ వెంకటరత్నం, గోకుల్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో చైతన్య హైస్కూల్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) స్థానిక మార్కండేయ కాలనీ ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లోచైతన్య హైస్కూల్ టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు 20 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసిన విద్యార్థులు.ఆనాటి జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చైతన్య హైస్కూల్ టెన్త్ క్లాస్ చేసుకుంటూ క్లాస్ రూం లో కాసేపు సరదా గా గడిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు సన్మానా కార్యక్రమాలు నిర్వహించుకొని అనాటి జ్ఞాపకాలను మళ్లీ గుర్తుచేసుకున్నారు. అనంతరం బోజన కార్యక్రమాలు నిర్వహించుకొని విద్యార్థులు ఆటలు ఆడి పాటలు పాడి సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ సర్ విజయ మేడమ్ మరియు ఉపాధ్యాయులు మల్లేష్. సత్యం.రాంరెడ్డి. మల్లేష్. ప్రకాష్ మరియు విద్యార్థులు.మల్లేష్ .శ్రీధర్ .సతీష్, నరేష్శ్రీకాంత్.అరుణ్.రాము.శ్రవణ్.కుమార్.తిరుపతి.జాకీర్.క్రాంతిరమేష్.సుకుమార్.సాగర్.ప్రసాద్.విక్రమ్.కల్పన.రజిత.రామ.ఫర్వీన్.ప్రియాంక.మౌనిక.గౌతమి. జ్యోతి.శిరీష.ఇంకా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## బీర్కూర్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



బీర్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండల కేంద్రం లో పట్టభద్రులు ఈనెల 27 వ తేదీన జరగనున్న ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును మన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీర్కూర్ మండల కేంద్రం లో యువ



నాయకులు శశి కాంత్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఓటర్స్ కి ఓటర్ల స్లిపులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం యువ నాయకు పృథ్వి,అశోక్,మేఘనాథ్, మదన్,పవన్, తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో అనారోగ్య కారణాల వల్ల వేముల చిన్న నరసింహ మరియు పోలపాక ఎటయ్య మరణించారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తు వేముల చిన్న నరసింహకు5,000/ ఐదు వేల రూపాయలు,పోలపాక ఎటయ్యకు 5,000/ ఐదు వేయిలు ఆర్థిక సహాయాన్ని డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అందజేశారు.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖా అధ్యక్షులు బుర్ర నరసింహ 2000 రెండు వేయిలు,కసిరబోయిన లింగయ్య 3,000/ముడు వేల రూపాయలు వేముల చిన్న నరసింహ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు,మచ్చ గిరి గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్,దమెర అంజయ్య,రేఖ మచ్చగిరి,పోలపాక నరసింహ, బుర్ర శీను,రెబస్ సత్తయ్య , మర్రి ముత్యాలు,పోలపాచ చెమయ్య,పోలపాక చంద్రయ్య, కసిరబోయిన నరసింహ,వేముల నరసింహ,వేముల ఎటయ్య, కసిరబోయిన మచ్చగిరి,చిలకమరి శ్రీనివాస్ చారి,వేముల రమేష్,మాటురి మెగులయ,రెబస్ నరేష్,ఐలపాక స్వామి,జినుకల మల్లేష్,షరిప్,వేముల శ్రీ రాములు, పులగళ్ళ స్వామి, పందిరి సంపత్, శివరాత్రి సంపత్ ఆకుల మచ్చగిరి,బోలుగుల రాజు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గం -జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్ )సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని పెట్టుబడిదారి విధానానికి విసిగిపోయి ప్రపంచ ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు.మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం జిల్లా విస్తృత సమావేశం మాటూరి బాలరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుదారి విధానంతో అనేక సంక్షోభాలు ఏర్పడి సమానత్వం కోసం పోరాడే ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని రాబోయే కాలంలో కమ్యూనిజానికి మంచి రోజులు రాబోతున్నాయని ప్రజలందరూ కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీపిలుపునిచ్చారు,ఇటీవల అమెరికాలో నూతనంగా ఏర్పడిన ట్రంప్ ప్రభుత్వం భారతీయులను దేశం నుంచి గెంటి వేస్తుంటే భారత ప్రధాని నరేంద్ర మోడీ వారితో సన్నిహిత్య సంబంధాలను ఏర్పాటు చేసుకుంటున్నామని మరొక చెప్తుండడం ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు ఇటీవల కాలంలో శ్రీలంకలో పెట్టుబడుదారి దోపిడీ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసి కమ్యూనిస్టుల పాలనను కోరుకున్నారని అందులో భాగంగానే శ్రీలంక అధ్యక్షునిగా కమ్యూనిస్టు నాయకుడు దేశ అధ్యక్షుడు అయ్యారని గుర్తుచేశారు.అందుకేభారతదేశంలో కూడా రాబోయే కాలంలో దేశాన్ని పరిపాలిస్తున్న పెట్టుబడుదారి విధానానికి కొమ్ముకాసే నాయకుపై ప్రజలు విసిగిపోయి కమ్యూనిస్టుల పాలన కోరుకోవడం జరుగుతుందని తెలిపారు సమాజంలో దోపిడీ దౌర్జన్యాలకు పీడనలకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకై సాంఘిక అణిచివేతకు గురయ్యే ప్రజల తరపున కమ్యూనిస్టులు పోరాడుతున్నారని సమస్యలు పరిష్కారం కావాలంటే కేవలం సోషలిజమే మార్గమని కమ్యూనిస్టులు చేసే ప్రజాపోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుందన్నారు స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో గ్రామాల్లో అనేక ప్రజా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు,త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా సిపిఎం అన్ని గ్రామాల్లో సర్పంచ్ ఎంపీటీసీలుగా పోటీ చేయాలనీ ప్రజా సమస్యల కోసం నిత్యం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మార్చి నెలలో జిల్లా వ్యాప్తంగా పోరు యాత్ర నిర్వహించబోతున్నామని గ్రామాల్లో సర్వేలు నిర్వహించి సమస్యలపై కరపత్రాలు ముద్రించి గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఆందోళనలను నిర్వహిస్తామని ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలకు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,దాసరి పాండు, బూర్గు కృష్ణారెడ్డి, జల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసచారి, వలిగొండ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి, బొల్లు యాదగిరి, గంగాదేవి సైదులు, బొడ్డుపల్లి వెంకటేశం,దయ్యాల నరసింహ,మాయ కృష్ణ, బోలగాని జయరాములు,కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేశం, గుండు వెంకట నర్సు, కోట రామచంద్ర రెడ్డి, వనం ఉపేందర్, వలిగొండ మండల నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి,కూర శ్రీనివాస్,వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మెరుగు వెంకటేశం,దుబ్బ లింగం, కవిడే సురేష్, గర్దాసు నరసింహ, కళ్లెం సుదర్శన్ రెడ్డి, బూడిద మనమ్మ, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన వట్టిపల్లి రాములమ్మ అకస్మాత్తుగా మరణించారు,వారి యొక్క కుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/ వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమం

## జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్





వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం,స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటలు ఉధృతం చేస్తామని,ఆత్మగౌరవంహక్కుల సాధన కోసంఉద్యమించాలని వక్తలు పిలుపునిచ్చారు. వలిగొండ మండల కేంద్రంతో పాటు వలిగొండ టౌన్ మార్కెట్ దగ్గర చర్చి కాలనీ నాగారం గ్రామంలో ఎన్ పి ఆర్ డి 15 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ జండా ఎగిరే చేశారు.ఈ సందర్భంగా ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ జాలి, దయ, కరుణ మాకొద్దు, మా హక్కులు మాకు కావాలి అంటూ దేశ వ్యాప్తంగా వికలాంగులను ఐక్యం చేయడానికి 2010 ఫిబ్రవరి 21-22 తేదీల్లో ఎన్ పి ఆర్ డి కలకత్తా పట్టణంలో ఏర్పడిందని,ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం వికలాంగులను సమీకరించి పోరాటాలు చేస్తుందని అన్నారు.పార్లమెంట్ వేదికగా వికలాంగుల సమస్యలను చర్చించి అనేక సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేసిందని అన్నారు.2016 ఆర్ పి డి చట్టం సాధన, అంత్యోదయ రేషన్ కార్డ్స్,రైల్వేలో సౌకర్యాలు, సామూహిక ప్రాంతాలు అవరోధ రహితంగా మార్చడం, నేషనల్ ఇన్స్టిట్యూట్ విలీననికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి విజయాలు సాధించిందని అన్నారు.మహిళా వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం సమరశిల పోరాటాలు చేసిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందుతున్నాయని అన్నారు.పెన్షన్ పెంపుతో పాటు స్థానిక సంస్థల్లో,నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు.బడ్జెట్లో నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని బడ్జెట్ను సవరించి 5 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రయివేట్ పరిశ్రమలలో వికలాంగులకు 5 శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి వలిగొండ మండల అధ్యక్షురాలు బర్ల పార్వతి నాగారం గ్రామ అధ్యక్షులు గోల శీను నక్క వేణు జుట్టు యాదగిరి కర్రి శ్రీహరి ముత్యాల కిష్టమ్మ కర్రి లక్ష్మమ్మ మార్కెట్ చర్చి కాలనీ అధ్యక్షురాలు ఎదురుగట్ల కొమరమ్మ కార్యదర్శి ఎదురుగట్ల రవి ఎదురుగట్ల సురబిందో ఎదురుగట్ల అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య సిసి రోడ్ల శంకుస్థాపన

# 40 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం



శుభోదయం ప్రతినిధి , ఫిబ్రవరి 25: చేవెళ్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. చేవెళ్ల మండల పరిధిలోని ఖానాపూర్, రేగడి ఘనపూర్, ఇంద్ర రెడ్డి నగర్ (నాంచేరి) గ్రామాల్లో సుమారు ?40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల కు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కుపల్లి మహిపాల్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య, స్థానిక యూత్ అధ్యక్షుడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గులాభీ సైనికులు పనిచేయాలి

## రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) : తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది గులాభీ జెండా. తెలంగాణ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసింది తొలి సిఎం కేసీఆర్ బి.ఆర్.ఎస్ శ్రేణులు గులాబీ పార్టీ పటిష్టత గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భారత రాష్ట్ర సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీలో బిఆర్ఎస్ రామగుండం నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోరుకంటి చందర్ టిఆర్ఎస్ శ్రేణులు ఉద్దేశించి మాట్లాడారు. అబద్దాల హామిలతో గద్దెనెక్కినా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. రాబోయే రోజులు మనవే నని.గులాబీ శ్రేణులు వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని చందర్ గారు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన టిఆర్ఎస్ లోనే కొనసాగుతున్న శ్రేణు ల నిబద్ధత ఎంతో గొప్పదన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో



ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి వివరించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతి పల్లెలో గులాబీ శ్రేణులు కలియతిరగాలని, బిఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమమే లక్ష్యంగా తాము పని చేశామని అయితే పదవుల కోసం మాత్రం ఉద్యమంలో తిరగ లేదని చెప్పారు. పదవులే ప్రధానంగా, హోదాలే లక్ష్యంగా ఉద్యమ పార్టీలో తిరగడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ విస్తృతస్థాయి సమావేశంలో ప్రజాక్షేత్రంలో టిఆర్ఎస్ శ్రేణులు తీసుకోవాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణ పై నేతలు, శ్రేణులతో కోరు కంటి చందర్ గారు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, మాజీ జడ్పిటీసీ అముల నారాయణ, మాజీ కార్పొరేటర్లు పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, కల్వచర్ల కృష్ణ వేణీ, బాదె అంజలి, ముదాం శ్రీనివాస్, గోపు ఐలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, యాదవ్, అచ్చ వేణు, నూతి తిరుపతి, రాకం వేణు, జె .వి.రాజు, బోడ్డు రవీందర్,బోడ్డుపల్లి శ్రీనివాస్ కాల్వ శ్రీనివాస్ చెలకలపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, కన్నూరి సతీష్ కుమార్, కౌలిపాల మధుకర్ రెడ్డి, బండారి ప్రవీణ్, ఆర్శనపల్లి శ్రీనివాస్, తుంగపిండి సతీశ్, మెరుగు పోశం, జక్కుల తిరుపతి, మామిడాల ప్రభాకర్, కొల లత పిల్లి రమేష్, తోట వేణు, మేడి సదానందం,బొబ్బలి సతీష్,కుడుదుల శ్రీనివాస్,మాదాసు రామమూర్తి, నిట్టూరి రాజు, మహేందర్, ఆవునూరి వెంకటేష్, కొడి రామకృష్ణ, చల్లా రవీందర్ రెడ్డి, ఆడప శ్రీనివాస్, సత్యం సట్టు శ్రీనివాస్, వీరాలాల్, నీరటి శ్రీనివాస్, ప్రశాంత్ ముదిరాజ్, యాసర్ల తిమ్మెతి, ముద్దసాని సంధ్యా రెడ్డి, కిరణ్ రామారాజు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారికి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి గెలవాలని ఘనంగా పూజలు నిర్వహించిన ఈర్ల రాజు ముదిరాజ్





అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)పటాన్చెరు నియోజకవర్గ అమీన్పూర్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ కరీంనగర్ మెదక్ నిజాంబాద్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని ఈరోజు పటేల్ గూడా గ్రామంలో గ్రామ దేవత శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గంగుల అంజిరెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు చీమల శ్రీహరి,శ్రీనివాస్ రెడ్డి, సముద్రాల రాకేష్,నల్లగోని రాజ్ కుమార్,వీరాంజనేయులు, ఈర్ల భాస్కర్ ముదిరాజ్,రామ కిషన్,రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి శాంతినగర్ కాలనీ శ్రీనగర్ కాలనీలో ప్రచారం



అమీన్పూర్, (శుభోదయం న్యూస్): గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో భాగంగా ఈరోజు సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారు మరియు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్ప రెడ్డి గారు జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి శాంతినగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, గీత స్కూల్, మంజీరా స్కూల్, శ్రీ సాయి శివ స్కూల్ , శాంతినికేతన్ స్కూల్ , కృష్ణవేణి టాలెంట్ స్కూల్, భాష్యం బ్లూమ్స్ స్కూల్ టీచర్స్ మరియు గ్రాడ్యుయేట్స్ ఓటర్స్ ను కలిసి ఫిబ్రవరి 27వ తారీకు జరగబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్ లో మొదటి ప్రాధాన్యత ఓటు అంజిరెడ్డి చిన్న మైల్ గారికి వేసి ఆశీర్వదించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా, జగన్ రెడ్డి, ప్రసాద్ యాదవ్, శివ కుమార్ యాదవ్, విష్ణు, వికాస్, అనిల్, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి ఏఐసీసీ కార్యదర్శి పీసీ విష్ణునాథ్, నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.మంగళవారం నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అవుల రాజి రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల మీడియా సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి పీసీ విష్ణునాథ్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, ముదిరాజ్ కార్పొరేషన్



చైర్మన్ జ్ఞానేశ్వర్, మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి గార్లతో కలిసి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ పీసీ విష్ణునాథ్ మరియు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో 56 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగలను భర్తీ చేశారని కొనియాడారు. దానికి తోడు తన నాయకత్వ పటిమతో తెలంగాణను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చారని తెలిపారు. తెలంగాణకు కాంగ్రెస్ హాయంలో వచ్చిన రూ. రెండు లక్షల కోట్ల పెట్టుబడులతో వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు దోరుకుతాయన్నారు. యువత కోసం నిరుద్యోగుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ కు కాంగ్రెస్ పార్టీకి గ్రాడ్యుయేట్లు అండగా నిలబడాలని కోరారు. ఈ నెల 27 న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రజల సమస్యల గురించి స్పందించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) మనందరి ప్రియతమ నాయకులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ప్రజా



పాలన భాగంగా ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన లో ప్రజల సమస్యలు తెలుసుకొని మాట్లాడి వారి సమస్యలను తిరుస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.ఈ కార్యక్రమంలో వివిధ డివిజనల్ సంబంధించిన నాయకులు తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ సంఘం మండల స్థాయి సమావేశం కరపత్రం ఆవిష్కరణ



వరంగల్:(శుభోదయం న్యూస్ ):ఈనెల 28 వ తేదీన పర్వతగిరి మండల కేంద్రం లో జరుగు తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల స్థాయి సమావేశం జయప్రదం కై సంబందించిన కరపత్రం ను ఈరోజు పర్వతగిరి మండల కేంద్రం లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు ఆవిష్కరించారు. 28 న జరుగు మండల స్థాయి సమావేశం అనంతరం తెలంగాణ అంబేద్కర్ సంఘం పర్వతగిరి మండల కమిటి ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం లో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను. నరసయ్య,వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల. మహేష్,జిల్లా కన్వీనర్ తాటికాయల. వివేకానంద,కోకన్వీనర్ జంగిలి. భాస్కర్,నాయకులు జిల్లా. రవి,కాసర్ల. రాములు,అర్షం.కుమార్ తదితరులుపాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు : (శుభోదయం న్యూస్)తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం తన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సంతోష్ రెడ్డి వివాహం సందర్భంగా స్వామి వారి ఆలయంలో తొలి వివాహ పత్రికను అందించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి వెంకన్న ఆశీస్సులతో పటాన్చెరు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి వెంట ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ ఎంపీటీసీ కొల్కురి రామచంద్రా రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో శ్రీ శ్రీ శ్రీ మహాదేవుని మహా శివరాత్రి కరపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్





పటాన్చెరు : (శుభోదయం న్యూస్) సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ మహాదేవుని ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాల కరపత్రికను ఆవిష్కరించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో పటాన్చెరులో ఫ్రీ చికెన్ మేళా ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు : (శుభోదయం న్యూస్): ప్రజలలో చికెన్ తినడంపై అపోహలు భయాలు తొలగించేందుకు పౌల్ట్రీ పరిశ్రమపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న చిరు వ్యాపారులను ఆదుకునేందుకు అతి త్వరలో పటాన్చెరు నియోజకవర్గంలో చికెన్ మేళా ఏర్పాటు చేసి ఉచితంగా చికెన్ వంటకాలు, గుడ్లు పంపిణీ చేయనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని చికెన్ వ్యాపారులతో ఆయన సమావేశమయ్యారు. బర్డ్ ఫ్లూ సమస్య మూలంగా నెల రోజులుగా కొనుగోళ్ళు లేక తీవ్రంగా నష్టపోతున్నామని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి రోజు నష్టాలను ఎదుర్కొంటూ జీతాలు చెల్లించలేక నరకయాతన అనుభవిస్తున్నామని వాపోయారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పటాన్చెరు నియోజకవర్గంలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. కేసులు నమోదు కాని ప్రాంతంలో నిర్భయంగా చికెన్ ఉత్పత్తులు తినవచ్చని అన్నారు. ఈనెల 27వ తేదిన పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గం వ్యాప్తంగా చికెన్ ఉత్పత్తులతో చికెన్ మేళా ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం పౌల్ట్రీ పరిశ్రమను ఆదుకునేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల డైరీ ఆవిష్కరించిన.... ఎంపీడీవో కే ప్రమోద్ కుమార్



సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 25(శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ నూతన డైరీ క్యాలెండర్ నారాయణపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే ప్రమోద్ కుమార్ చేతుల మీదుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు టి పి ఎస్ ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బి వెంకటేశం మండల అధ్యక్షుడు కే అమరేందర్ జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు వెంకటేశ్వర్లు చెరుకుపల్లి మమత మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు ఏ లక్ష్మిజి సువర్ణ కోశాధికారి సిహెచ్ సతీష్ కుమార్ పంచాయతీ కార్యదర్శులు ఎస్ సంతోష ఎన్ వినయ్ పి గంగారాం లచ్చిరాం సుభాష్ చంద్రబోస్ బాలకృష్ణ కె ఊషయ్య, దశరథ కే నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## : శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ సెలబ్రేషన్స్




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): సింగరాయకొండ మండలం మూలగుంటపాడులోని శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ సెలబ్రేషన్స్ జరిగాయి. ముఖ్యఅతిథిగా యాక్టర్, ప్రొడ్యూసర్, మోటివేషన్ స్పీకర్, ఎఫ్2ఫేమ్ కె .వి . ప్రదీప్ వచ్చారు.ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన విద్య లక్ష్యాలు పెట్టుకుని చదివితే మనం అనుకున్న గోల్స్ సాధిస్తామని తెలిపారు. కరెస్పాండంట్ సైకం వెంకటేశ్వరావు మాట్లాడుతూ విలువలుతో నడుపుతున్న విద్యానికేతన్ విద్య సంస్థను ను ఆదరిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు టీచర్స్ పాల్గొన్నారు.

## లేపాక్షి లో ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు.



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ) ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను ఈరోజు నుంచి అనగా 25వ తారీకు నుంచి ఒకటవ తేదీ వరకు ప్రతిరోజున ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది . అందులో భాగంగా ఈరోజు శ్రీ మహాగణపతి సుదర్శన హెూమం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందం, ఈవో నరసింహామూర్తి సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నరసింహామూర్తి గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గాయపడిన బాధితున్ని పరామర్శించిన బహుజన చైతన్య వేదిక బృందం



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) హిందూపురం పట్టణంలో అంబేద్కర్ నగర్ కు చెందిన శివకుమార్ నికంపల్లి ప్రాంతంలో శివకుమార్ కు సంబంధించిన వ్యక్తులతో ఫోన్లో గట్టిగా మాట్లాడినాడు అనే ఉద్దేశంతో సంబంధం లేని ఒక వర్గం వారు విచక్షణారహితంగా దాడి చేయడంతో శివకుమార్ కి చెయ్యి విరిగి తలకు బలమైన గాయం కావడం తో హిందూపురం లోని రాఘవేంద్ర హాస్పిటల్ లో చికిత్స పొందుతుండడంతో విషయం తెలుసుకున్న బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తన బృందమైన డివిఎంసి మెంబర్ బీచ్గానిపల్లి రామాంజినప్ప, చైతన్య వేదిక వేదిక గౌరవ సలహాదారు నాగార్జున తదితరులు కలిసి బాధితున్ని పరామర్శించి యోగక్షేమాలు కనుక్కొని అతని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగినది, ఈ దాడిని బహుజన చైతన్య వేదిక తీవ్రంగా ఖండిస్తూ ప్రజాస్వామ్య దేశంలో హింసకు చోటు లేకుండా చేయాలంటే ప్రభుత్వ వ్యవస్థలు చట్టాలను సమర్థవంతంగానూ కఠినంగా అమలు చేయాలని, హిందూపురం టూ టౌన్ సిఐ కి తెలియజేయడం జరిగినది. ఈ దాడిలో పాల్గొన్న వారిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐ నీ కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక గౌరవ సభ్యులయిన పరిగి రమేష్,బాబు, శేఖర్, పైడేటి గంగాధరప్ప, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలులో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త చరిత్ర రాయబోతున్నాం

### మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో దామోదర్ రాజనర్సింహ వెల్లడి



తెలంగాణ స్టేట్ బ్యూరో - దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్): హైదరాబాద్లోని టూరిజం ప్లాజాలో జరిగిన మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంస్మరణ సభలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు కాలె యాదయ్య, వేముల వీరేశం, తోట లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, డాక్టర్. చంద్రశేఖర్, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, మాజీ ఎంపీ పసునూరు దయాకర్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య, ప్రొఫెసర్ మల్లేశం, మాదిగ, మాదిగ అనుబంధ సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మేడి పాపయ్య మాదిగ, చింత స్వామి మాదిగ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ఎస్సీ కులాలో అసమానతల వల్లే ఆందోళనలు మొదలయ్యాయన్నారు . హక్కుల సాధన కోసం సుదీర్ఘ పోరాటం జరిగిందన్నారు. ఈ పోరాటంలో అసువులు బాసిన అమరులకు ఈరోజు నివాళులు అర్పించుకున్నామని వెల్లడించారు. జాతి ప్రయోజనాల కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరుల కుటుంబాలకు, మాదిగలు జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. ఎన్ని తరాలైనా అమరుల రుణం తీర్చుకోలేనిదని మంత్రి దామోదర్ రాజనర్సింహ కొనియాడారు. ఈ సందర్భంగా మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పుష్పాభిషేకం చేశారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించి 1నిమిషం మౌనం పాటించారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా మాదిగ అమరవీరుల కుటుంబ సభ్యుల కాళ్లు కడిగి.. ఘనంగా సన్మానించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం చెక్కులను మంత్రి దామోదర రాజనర్సింహ ఇతర శాసనసభ్యులతో కలిసి అందజేశారు.హక్కుల కోసం జరిగే పోరాటాలకు రాజకీయ రంగు పూయకూడదన్నారు. మానవత్వంతో నిర్ణయాలు తీసుకోవాలన్నారు. వర్గీకరణ విషయంలో అదే జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపలే




వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో ప్రకటన చేసిన ఘనత గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కిందన్నారు. మాదిగల పట్ల వారి నిబద్ధత, పేదల హక్కుల పట్ల చిత్తశుద్ధి కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ప్రశంసించారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.సుప్రీంకోర్టు తీర్పునకు అనుకూలంగా, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసేలా అన్ని విధాల అధ్యయనం చేసిన తర్వాత ఏక సభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. నివేదికలో వంకలు పెట్టడానికేం లేదన్నారు. వర్గీకరణపై అబద్ధాలు, మోసం, రాజకీయం కోసం విమర్శలు చేయొద్దని హితువు పలికారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ పై త్వరలో చట్టం చేస్తామన్నారు. ఆ తర్వాత పెద్ద సంఖ్యలో ఉద్యోగాల భర్తీ చేపడుతామని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు.ఎస్సీ వర్గీకరణ అమలు లో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కొత్త చరిత్ర రాయబోతున్నామన్నారు. మీకు ఎక్కడ అవసరమున్నా, ఏ ఆపదున్నా ఆదుకునే బాధ్యత మా ప్రభుత్వానిదిని భరోసా కల్పించారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.ఈ సంస్మరణ సభలో మాదిగ, మాదిగ అనుబంధ కులాల ఐక్యవేదిక ముఖ్య నాయకులు ముంజగల విజయకుమార్, మేరీ మాదిగ, సంగీతపు రాజలింగం, మేడి రమణ, దొమ్మాటి శివకుమార్, దేవుని సతీష్ మాదిగ, గంధం రాములు, ప్రజా గాయకులు ఏపూరి సోమన్న, బుల్లెట్ రాజు మాదిగ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## : శ్రీ విద్యానికేతన్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా ఫేర్వెల్ సెలబ్రేషన్స్



సింగరాయకొండ, మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):- సింగరాయకొండ మూలగుంటపాడు: శ్రీ విద్యానికేతన్ హై స్కూల్లో ఫేర్వెల్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శిగా నిలిచే ఈ ప్రత్యేక వేడుకలో ముఖ్య అతిథిగా ప్రముఖ నటుడు, నిర్మాత, మోటివేషన్ స్పీకర్ కె .వి . ప్రదీప్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కె .వి . ప్రదీప్ మాట్లాడుతూ,




విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో ముందుకు సాగితే తమ గోల్స్ను సులభంగా సాధించగలరని సూచించారు. మన కష్టానికి, పట్టుదలకూ ప్రతిఫలంగా విజయం లభిస్తుందని, ఈ దశలో విద్యార్థులు స్వీయనిబద్ధతతో ముందుకు సాగాలని ఉద్దేశించారు.పాఠశాల కరెస్పాండెంట్ సైకం వెంకటేశ్వరావు మాట్లాడుతూ, శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ విలువలతో కూడిన విద్యను అందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందని తెలిపారు. విద్యానికేతన్ను ఆదరిస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఫేర్వెల్ ఇచ్చిన జూనియర్ విద్యార్థులు, సీనియర్ విద్యార్థులు పాల్గొని, తమ అనుభవాలను పంచుకున్నారు. సీనియర్ విద్యార్థులు తమ స్కూల్ జీవితం మధురమైన అనుభూతిగా మిగిలిపోతుందని, ఈ పాఠశాల తమకు ఇచ్చిన పునాదిపై భవిష్యత్తును నిర్మించుకుంటామని పేర్కొన్నారు.విద్యార్థుల అభ్యాసాన్ని ప్రోత్సహిస్తూ కళాత్మక ప్రదర్శనలు, పాటలు, నృత్యాలతో ఫేర్వెల్ వేడుక సందడిగా సాగింది. విద్యార్థుల ఆనందోత్సాహం, ఉపాధ్యాయుల స్నేహపూర్వక ఆత్మీయత ఈ కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా నిలిపాయి.

## గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్



తెలంగాణ : గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ వేదికగా బయో ఆసియా సదస్సు-2025 ను నిర్వహించారు. ఈ సదస్సును సిఎం రేవంత్ ప్రారంభించారు. వేదికపై సిఎం రేవంత్ మాట్లాడుతూ. గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందన్నారు. ఈ రంగానికి సంబంధించి నగరంలో గొప్ప నిపుణులున్నారన్నారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ రాబోతున్నాయని.. భారత్‌లోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ వాహనాల కేంద్రంగా నగరం మారిందన్నారు. హైదరాబాద్‌ను సరికొత్త ఆవిష్కరణల కేంద్రంగా మారుస్తామన్నారు. రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ ఎకానమీగా మార్చాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో క్వీన్స్ లాండ్ యూనివర్సిటీకి మంచి పేరుందని చెప్పారు. విదేశీ వర్సిటీల నిపుణులు.. ఫార్మా రంగం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఫార్మా రంగం అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తోందన్నారు. ఏఐ, క్వాంటమ్, రోబోటిక్స్ సాయంతో వైద్య రంగం రూపురేఖలు మారుతున్నాయని వెల్లడించారు. ఇక్కడి ఎకో సిస్టమ్ అంతర్జాతీయ కంపెనీలను ఆహ్వానిస్తోందన్నారు. తమ ప్రభుత్వ విధానాలు చూసి అంతర్జాతీయ కంపెనీలు వస్తున్నాయని అన్నారు. దేశంలోనే ఎక్కువ పెట్టుబడులు ఆకర్షించే రాష్ట్రంగా తెలంగాణ మారిందని చెప్పారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పనలో మిగతా రాష్ట్రాలకంటే ముందున్నామన్నారు. హైదరాబాద్‌కు వచ్చే కంపెనీల ద్వారా 5 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## ఒహియో గవర్నర్ రేసు..
## వివేక్ రామస్వామికి ట్రంప్ మద్దతు



వాషింగ్టన్:భారత సంతతికి చెందిన బయోటెక్ బిలియనీర్ వివేక్‌రామస్వామిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు కురిపించారు. ఆయనను ఒహియో గవర్నర్ అభ్యర్థిగా బలపరుస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ట్రంప్ తన ఎక్స్ ఖాతాలో వివేక్‌ను కొనియాడుతూ పోస్టు చేశారు. 'గొప్ప రాష్ట్రమైన ఒహియో గవర్నర్ పదవికి వివేక్ రామస్వామి పోటీలో ఉన్నారు. నాకు వివేక్ బాగా తెలుసు. అతడు ఒక ప్రత్యేకమైన వ్యక్తి. అధ్యక్ష అభ్యర్థిగా నాతో పోటీ పడ్డాడు. అమెరికాను ప్రేమించే వ్యక్తి వివేక్. అతడు ఒహియోకు గొప్ప గవర్నర్ అవుతాడు. వివేక్‌కు నా పూర్తి మద్దతు ప్రకటిస్తున్నా'అని ట్రంప్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న ఒహియో గవర్నర్ ఎన్నికల కోసం వివేక్ రామస్వామి సోమవారం సిన్సినాటి నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిలియనీర్ ఇలాన్ మస్క్ కూడా వివేక్‌కు మద్దతు ప్రకటించి గుడ్‌లక్ చెప్పడం విశేషం. అయితే వివేక్ ఒహియో గవర్నర్‌గా రిపబ్లికన్ పార్టీ తరపున పోటీ చేయాలంటే ముందు పార్టీ ప్రైమీరీల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ప్రైమరీల్లో వివేక్‌తో ఇద్దరు రిపబ్లికన్ నేతలు పోటీ పడుతున్నారు.

## బంగ్లాదేశ్‌కు జైశంకర్ వార్నింగ్..
## ఏదో ఒకటి తేల్చుకోవాలి లేదంటే..



న్యూఢిల్లీ:బంగ్లాదేశ్‌కు భారత విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. భారత్ పట్ల వారి వైఖరి స్థిరంగా ఉండడం లేదన్నారు. అక్కడి మధ్యంతర ప్రభుత్వం భారత్‌ను రోజుకో విధంగా అపఖ్యాతి పాలుచేయాలని చూస్తోందని విమర్శించారు. భారత్‌పై రోజుకు ఒక రకంగా మాట్లాడుతూ మంచి సంబంధాలు కావాలంటే కుదరదన్నారు. ఏది కావాలో బంగ్లాదేశ్ ముందు తేల్చుకోవాలని సూచించారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై దాడులు, ఆ దేశ అంతర్గత రాజీకీయాలు భారత్‌తో సంబంధాలను ప్రభావితం చేస్తాయన్నారు. భారత్‌తో శత్రుభావం పెంచుకోవాలనుకునే సంకేతాలివ్వడం బంగ్లాదేశ్‌కు మంచిది కావన్నారు. ఇటీవలే జైశంకర్ బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి హుస్సేన్‌తో భేటీ అయ్యారు. బంగ్లాదేశ్ ఉగ్రవాదంపై మెతక వైఖరితో వ్యవహరించకూడదని ఈ భేటీలో జైశంకర్ స్పష్టం చేశారు.ఏకాగా, బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఆందోళనలు జరిగిన షేక్‌హసీనా ప్రభుత్వం పడిపోయిన తర్వాత మధ్యంతర ప్రభుత్వం ఏర్పడిన విషయం తెలిసిందే. మహ్మద్ యూనిస్ ఆధ్వర్యంలో ఏర్పడిన మధ్యంతర ?ప్రభుత్వం భారత్‌పై శత్రుభావంతో వ్యవహరిస్తోంది. అంతేకాకుండా బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపైనా దాడులు జరుగుతున్నాయి.ు

## సుప్రీంకోర్టులో వైఎస్సార్‌సీపీ నేతలకు ఊరట



ఢిల్లీ: టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, జోగి రమేష్, దేవినేని అవినాష్ సహా 24 మందికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ముందస్తు బెయిల్‌ను మంజూరు చేసింది. విచారణ జరిపిన జస్టిస్ సుధాంశు దులియా ధర్మాసనం.. షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు.. విచారణకు సహకరించాలని ఆదేశించింది. ఏపీ ప్రభుత్వం తరువు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా.. బెయిల్‌ను వ్యతిరేకించగా, ఈ కేసుపైనే ఎందుకు స్పెషల్ అటెన్షన్ అంటూ సిద్ధార్థ లూత్రాను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. ఇది రాజకీయపరమైన కేసు అని.. పాస్ పోర్ట్‌ను ఇప్పటికే సరెండర్ చేశామన్నారు. దాడికి పాల్పడ్డ 30 మందికి ఏపీ హై కోర్టు ఇప్పటికే రెగ్యులర్ బెయిల్ ఇచ్చింది. టీడీపీ ఆఫీస్‌పై దాడి జరిగిన రోజు అక్కడ లేరు. వీళ్ల ప్రమేయంపై ఎలాంటి ఆధారాలు లేవు" అని కపిల్ సిబల్ పేర్కొన్నారు. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి, న్యాయవాది అల్లంకి రమేష్ హాజరయ్యారు.

# జెలెన్‌స్కీ విషాదయోగం!



'కర్ర గలవాడిదే బర్రె' నానుడి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి చాలా ఆలస్యంగా అర్థమైనట్టుంది. మూడేళ్లుగా అరువు తెచ్చుకున్న బలంతో రష్యా సేనలను ఢీకొడుతూ రేపో మాపో విజయం తన దేనన్న భ్రమల్లో బతికిన ఆయన, శాంతి కోసం పదవీత్యాగానికైనా సిద్ధమని తాజాగా ప్రకటించారు. అంతేకాదు... ఉక్రెయిన్‌కు నాటో సభ్యత్వం కావాలట! జో బైడెన్ హయాంలో ఆయనకు అటు డాలర్లూ, ఇటు మారణాయుధాలూ పుష్కలంగా వచ్చిపడ్డాయి. ఆ కాలంలో ఆయనకు ఎవరన్నా లెక్కలేకుండా పోయింది. నిరుడు ఆగస్టులో ప్రధాని నరేంద్ర మోదీ శాంతి సాధనలో భాగంగా తొలుత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలిశారు. ఆ తర్వాత ఉక్రెయిన్ వెళ్లి జెలెన్‌స్కీతో చర్చించారు. మోదీ వచ్చి వెళ్లిన వెంటనే ఆయన్ను హేళన చేస్తూ మాట్లాడారు. నియంతతో చేతులు కలిపి నీతులు బోధిస్తారా అంటూ విరుచుకుపడ్డారు. దౌత్య మర్యాదల్ని అతిక్రమించారు. ఏడాది తిరగకుండా అంతా తలకిందులైంది. అణకువ ఒంటబట్టినట్టుంది. దురుసుగా, కఠినంగా, అవమానకరంగా మాట్లాడుతున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను ప్రసన్నం చేసుకోవటానికి నానా పాట్లూ పడుతున్నారు. అందులో భాగంగానే తాజా ప్రతిపాదనలు చేశారు. వీటిని ట్రంప్ అంగీకరిస్తారని జెలెన్‌స్కీ ఎలా అనుకున్నారో అర్థంకాదు. 'ఎన్నికల్లేకుండా అధికారం చలాయిస్తున్న నియంత'గా తనను నిందించిన ట్రంప్ పదవీ పరిత్యాగ ప్రకటనల్ని ఖాతరు చేస్తారనుకోవటం, మెచ్చుకోలు మాటలు మాట్లాడుతారనుకోవటం తెలివితక్కువతనం. నాటోకు తిలోదాకాలిచ్చేందుకు సిద్ధపడుతున్న ట్రంప్‌ను ఆ సంస్థ సభ్యత్వం ఇప్పించమనటం మూర?త్వం. ఈ మూడేళ్ల యుద్ధంలో రష్యాను ఉక్రెయిన్ ముప్పుతిప్పలు పెట్టిన మాట వాస్తవం. అమెరికా, పాశ్చాత్య దేశాలు అందించిన క్షిపణులతో, డ్రోన్‌లతో రష్యా నగరాలపై దాడులు చేసి నష్టపరిచిన ఉదంతాలూ కోకొల్లలు. పర్యవసానంగా నేడో రేపో విజయం ఖాయమని భావించి దురాక్రమణకు దిగిన పుతిన్ అయోమయంలో పడిన సంగతి కూడా నిజం. ఒకపక్క అమెరికా, పాశ్చాత్య దేశాల ఆర్థిక ఆంక్షలూ, మరోపక్క నేల రాలుతున్న సైనికుల ఉదంతాలూ, ధ్వంసమవుతున్న కీలక సైనిక స్థావరాలూ ఆయనకు కంటిమీద కునుకులేకుండా చేశాయి. ఉత్తర కొరియా నుంచి సైన్యాన్ని తీసుకొచ్చి రణరంగంలో ముందుకు నడిపించినా పెద్దగా ఫలితం దక్కలేదు. ఇక దీన్నుంచి గౌరవప్రదంగా బయటికి రావాలనుకున్నా అన్ని దారులూ మూసుకు పోయాయి. చివరకు అణ్వాయుధాలనే నమ్ముకోక తప్పదన్న నిర్ణయానికి కూడా వచ్చారని కథనాలు వెలువడ్డాయి. నిజానికి ఆ ఒక్క భయమే అమెరికా, పాశ్చాత్య దేశాలను ముందుకు అడుగేయ నీయలేదు. మాటలకేం... కోటలు దాటేలా చెప్పారు. ఆచరణలో మాత్రం ఎంతసేపూ ఉక్రెయిన్‌ను ముందుకు తోసి లబ్ధి పొందుదామన్న ధ్యాస తప్ప అమెరికాకు మరేం పట్టలేదు. ఉక్రెయిన్ తీవ్ర నష్టాలు చవిచూసింది. గణనీయంగా భూభాగాన్ని కోల్పోయింది. తిరిగి స్వాధీనం చేసుకున్నవి సైతం అనంతర కాలంలో రష్యా సేనలకు చిక్కాయి. పట్టణాలు, నగరాలు శిథిలమయ్యాయి. ఒక దశలో సైన్యం చాలటం లేదని యువతీ యువకులకు సైనిక శిక్షణనిచ్చి ఉరికించారు. అయితే అదే మంత ఫలితం ఇవ్వలేదు. మొత్తంగా 3,80,000 మంది ఉక్రెయిన్ పౌరులు, సైనికులు గాయాల పాలయ్యారు. కాళ్లూ చేతులూ పోగొట్టుకున్న సైనికులు లక్షల్లోనే ఉంటారు. 46,000 మంది సైనికులు మరణించగా, వేలాదిమంది ఆచూకీ లేకుండా పోయారు. అనేకులు బందీలుగా చిక్కారు. ట్రంప్ దృష్టంతా ఉక్రెయిన్ నేలలో నిక్షిప్తమైవున్న అపురూప ఖనిజాలు, ఇతర సహజ వన రులపై ఉంది. మూడేళ్లుగా తాము 50,000 కోట్ల డాలర్లు ఖర్చుచేశామని అమెరికా లెక్కలు చెబు తోంది. కానీ అది 12,000 కోట్ల డాలర్లు మించదని ఉక్రెయిన్ మొత్తుకుంటున్నది. పది తరాల ఉక్రె యిన్ పౌరుల్ని పీల్చిపిప్పిచేసే అమెరికా ఒప్పందం ససేమిరా సమ్మతం కాదన్న జెలెన్‌స్కీ మొర వినే నాథుడే లేడు. ఇన్నాళ్లూ అమెరికా సలహాతో ఉక్రెయిన్‌కు అన్నివిధాలా అండదండలందించిన పాశ్చాత్య దేశాలు సైతం ట్రంప్‌ను ధిక్కరించదల్చుకుంటే తమతో మాట్లాడొద్దని చెప్పటం ఆయనకు మింగుడుపడటం లేదు. ఒకపక్క అమెరికా రూపొందిస్తున్న ముసాయిదా ఒప్పందం ప్రతిపాదనల్ని పదిరోజులుగా ఉక్రెయిన్ వరసబెట్టి తిరస్కరిస్తుండగానే దాదాపు అంతా పూర్తయిందని, తుది దశ చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ అనటం జెలెన్‌స్కీని ఊపిరాడనివ్వటం లేదు. అమెరికా ప్రతిపాదన ఒప్పుకుంటే చమురు, సహజవాయువు, ఖనిజాలతోపాటు పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల ద్వారా వచ్చే ఆదాయంలో సగం సమర్పించుకోవాలి. తామిచ్చిన ప్రతి ఒక్క డాలర్‌కూ రెండు డాలర్లు చెల్లించాలన్నది అమెరికా డిమాండ్. ఇంత చేసినా ఉక్రెయిన్ రక్షణకు గ్యారెంటీ ఇవ్వటానికి తిరస్కరించటం, ముసాయిదా ఒప్పందంలో తొలుత ఉన్న ఆ మాటను తొలగించటం జెలెన్‌స్కీకి మింగుడుపడని అంశాలు. ఎవరో ప్రోత్సహిస్తే అక్రమంగా సింహాసనం అధిష్ఠించటం, ఎవరికోసమో పొరుగు దేశంపై తొడగొట్టడం ఎంత ఆత్మహత్యా సదృశమో వర్తమాన ఉక్రెయిన్‌ను చూసి అన్ని దేశాలూ గుణపాఠం నేర్చుకోవాలి. స్వీయప్రయోజనాలే సర్వస్వం అయిన యుగంలో బతుకుతూ అపరిపక్వతతో, అనాలోచితంగా తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే అవి చివరకు తననే కాటేస్తాయని జెలెన్‌స్కీ గ్రహించలేక పోయారు. ఒకనాడు అమెరికన్ కాంగ్రెస్‌లో యుద్ధ యోధుడిగా నీరాజనాలందుకున్న మనిషే ఇవాళ దిక్కుతోచని స్థితిలో పడ్డారు. మూడేళ్లలో ఎంత మార్పు!

# ద్వేష భాషణం



పాలన తామనుకున్నట్టుగా సాగాలంటే ఏలినవారు ఎప్పుడూ ప్రజల్లో ఏదో ఒక అశాంతిని రగిలించాలన్న 'సూత్రం' బీజేపీకి బాగా వంట బట్టినట్టున్నది. 'మందిరాలు - మసీదులు' మొదలు 'హిజాబ్ - హలాల్', 'మణిపూర్' వరకూ అవి సృష్టించిన మంటలు చల్లారనే లేదు, ఇప్పుడు సరికొత్తగా 'మహా కుంభమేళా'లో వరుసగా చోటుచేసుకున్న ఘటనలపట్ల ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలపై స్వయంగా ప్రధానే ఎదురుదాడికి దిగుతున్నారు. 'హిందూ విశ్వాసాన్ని ద్వేషించేవారు శతాబ్దాలుగా అక్కడక్కడా ఉంటూనే ఉన్నారు. వీరికి మద్దతివ్వడం ద్వారా విదేశీశక్తులు కూడా మన దేశాన్ని, మతాన్ని బలహీనపరచాలని చూస్తున్నాయి. సమాజాన్ని విభజించి ఐక్యతను బద్దలు కొట్టడమే వారి ఎజెండా' అని మోడీ విమర్శలను లంకించుకున్నారు. ప్రధాని ఏ రాష్ట్ర పర్యటనకు వెళ్లినా అక్కడ వల్లించే ప్రవచనాలు వారి రాజకీయ ప్రయోజనాలనే తప్ప, ప్రజా ప్రయోజ నాలను ప్రతిబింబించకపోవడం గర్హనీయం. నిన్నటికి నిన్న మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శంకుస్థాపన కార్యక్రమంలో పై విమర్శలు చేయడం గమనార్హం. మనకు విశ్వాసాలు అనేకం. ఆధ్యాత్మికతలో, భక్తిలో ఉండేది విశ్వాసమే. ఇందులో విద్వేషానికి, విధ్వంసానికి, వైరుధ్యాలకు తావేవుండదు. కానీ కాల ప్రవాహంలో ఆధిపత్య, రాజకీయశక్తులు తమ ప్రయోజనాల నిమిత్తం విశ్వాసాలను విద్వే షాలుగా మార్చి జనాన్ని విభజనకు గురి చేస్తూ తమ పబ్బం గడుపుకుం టున్నాయి. అందులో ఒక అడుగు ముందుండేది కాషాయ పరివారమే. జన సమూహాల్లో ఉన్న భక్తిభావానికి, మత పరమైన విద్వేష చర్యలకు ఎలాంటి సంబంధమూ లేదు. ఏ మతావలంబకులైనా మనుషులే కదా! విధ్వంసక మూకలకు ఇవన్నీ వినిపించవు. ఉద్వేగాలను రెచ్చగొట్టి విద్వేషాల మంటల్ని విస్తరింపజేసున్న ఉన్మత్త ఆధిపత్య వర్గాలకు, నిజమైన ప్రజల జీవన విధానము ఏమిటో ఎలా తెలుస్తుంది! నిత్యం మతవైరుధ్యాలను పెంచేవారు భక్తి ఎలా ఉంటుందో చూడగలుగుతారా! లేదు కదా! అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో గత దశాబ్ద కాలంగా మనుషుల్ని విభజించే, భయాన్ని సృష్టించే, మన సమాజంలోని పెద్ద సెక్షన్‌ను వేరు చేసే విద్వేష రాజకీయాలను చూస్తున్నాం. సామాజిక జీవనంలో మత విద్వేషం బుసలు కొడుతున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని 'ప్యూ రీసెర్చ్ సెంటర్' తాజా నివేదిక వెల్లడించింది. అందులోనూ మోడీ,షా,యోగిలే ముందు వరుసలో ఉన్నారని కూడా అది స్పష్టం చేసింది. ముస్లింల ఇండ్లను బుల్డోజర్లతో కూల్చేయడం, సైద్ధాంతికంగా, రాజకీయపరంగా విమర్శించిన ప్రొఫెసర్లు, యూని వర్సిటీ విద్యార్థులపై దేశద్రోహ కేసులు బనాయించడం, హలాల్, నమాజ్, మసీద్-మందిరం.. ఇలా విద్వేషాలను రెచ్చగొట్టే ఘటనలన్నింటికి కారకులెవరూ? మహమ్మద్ ప్రవక్తను తూలనాడుతూ బీజేపీ నేతలు నూపుర్ శర్మ, నవీన్ జిందాల్ చేసిన హేయమైన వ్యాఖ్యలపై అంతర్జాతీయ సమాజం దుమ్మెత్తిపోసిన సంగతి ప్రధానికి గుర్తు లేదా? తమకు తామే హిందూ మతానికి ప్రతినిధులుగా ప్రకటించేసుకుని, మైనారిటీలపై విద్వేషాన్ని కురిపిస్తూ తమ రాజకీయ అధికారానికి బాటలు వేసుకున్న పార్టీ బీజేపీ. వీరి కారా?నాల్లో తయారయ్యే విద్వేషం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. త్రివేణి సంగమంలో మహా కుంభమేళా ప్రారంభమైన నాటి నుంచి, ఆ పేరిట జరిగిన వరుస ప్రమాదాల్లో ఎంతమంది అసువులు బాసారో లెక్కలేదు. మౌని అమావాస్య నాటి ఘటనలో ముప్ఫై మంది మృతి చెందారని తెలిపారు. కానీ, అంతకు కొన్ని రెట్ల మంది మరణించారని, క్షతగాత్రులయ్యారని ప్రతిపక్షాలు, ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అవి నిజం కాదా? లేదంటే ప్రయాగ్‌రాజ్‌కు బయలుదేరిన యాత్రికులు ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకున్న తొక్కిసలాటలో పద్దెనిమిదిమంది మరణించడం వాస్తవం కాదా? ఇంకా కొందరి పరిస్థితి విషమంగానే ఉందనే వార్తలు ఆందోళన కలిగిస్తుంటే వారిని పట్టించుకోకుండా ప్రతిపక్షాలు హిందుమతంపై దాడి చేస్తున్నాయనడం ప్రధాని స్థాయి వ్యక్తికి తగునా? ప్రయాగ్‌రాజ్‌లో నీరు కలుషితం అయిందని, సాన్నానికి కూడా ఆ నీరు పనికి రాదని కేంద్రప్రభుత్వ సంస్థ ఇచ్చిన నివేదికనే తమరి ముఖ్యమంత్రి తప్పుపట్టారు. దాన్ని ఏమంటారు? తమ ప్రభుత్వంపై దాడి అంటారా? మైనారిటీల పట్ల, ప్రశ్నించేవారి పట్ల విద్వేషం పెంచుకున్న తర్వాత ప్రజాస్వామిక పాలన ఎలా చేయగలుగుతారు? విద్వేషాలను రెచ్చగొడుతూ మత వైషమ్యాలకు కారణమైతే అది ప్రజాస్వామ్యం ఎలా అవుతుంది? విద్వేషాలను రెచ్చగొట్టడం జాతీయ సమైక్యత, సమగ్రతలకు పెను ప్రమాదం. అలాంటి మతోన్మాద శక్తులు, వాటిని ప్రోత్సహించేవారు దేశానికి ప్రమాదకరం. ఏ మాటల వెనుక ఎలాంటి అర్థాలు దాగు న్నాయో తెలియనంతకాలం జనం మళ్లీ మళ్లీ మోసపోతూనే ఉంటారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రధాని ఇలాంటి మతపరమైన వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.

# ఊబకాయంపై కేంద్రం ఉద్యమం



దేశంలో ఊబకాయం తీవ్ర సమస్యగా మారుతోందని, దీన్ని అధిగమించడానికి చర్యలు చేపట్టాలని ఆదివారం జరిగిన మన్‌కీ బాత్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు ఇవ్వడం శుభపరిణామం. ఈ మేరకు ఊబకాయంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 10 మంది ప్రముఖులను కూడా నామినేట్ చేశారు. వీరిలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తదితరులు ఉన్నారు. ఈ ఉద్యమం మరింత విస్తరించేలా వీరంతా ఒక్కొక్కరు 10 మంది చొప్పున వ్యక్తులను నామినేట్ చేయవలసి ఉంటుంది. 2022లో ప్రపంచ ఆరోగ్యసంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 250 కోట్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయం సమస్యను ఎదుర్కొంటున్నారు. అనేక సమస్యలకు దారి తీసే ఊబకాయాన్ని అధిగమించడం మనందరి బాధ్యతగా ప్రధాని మోడీ గుర్తు చేశారు. తినే ఆహారంలో వంటనూనె వాడకాన్ని కనీసం పది శాతం మేరకు తగ్గించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి ప్రారంభంలో ఉత్తరాఖండ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ ఊబకాయం గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ఫిజికల్ యాక్టివిటీని ప్రోత్సహించే విధంగా ఫిట్ ఇండియా ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటూ అందుకు తగ్గట్టు వ్యాయామం చేయాలని సూచించారు. అన్నింటికన్నా ముఖ్యం నూనెల వినియోగాన్ని 10% వరకు తగ్గించుకోవాలని ప్రత్యేకంగా సూచించడం గమనార్హం. లాన్సెట్ నివేదిక ప్రకారం దేశంలోని పట్టణాల జనాభాలో దాదాపు 70% మంది అత్యధిక శరీర బరువుతో బాధపడుతున్నారు. ఊబకాయం బాధితులు ఎక్కువగా ఉన్న దేశాల్లో అమెరికా, చైనా తరువాత స్థానం భారత్‌దే. దాదాపు 8 కోట్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. వీరిలో మహిళలు 4.4 కోట్ల మంది ఉండగా, పురుషులు 2.6 కోట్ల మంది ఉన్నారు. చాలా మంది మహిళలు ఇంటిపనుల కారణంగా తమ ఆహారం గురించి, ఆరోగ్యం గురించి పట్టించుకోవడం లేదు. దీంతో వాళ్లు ఊబకాయం బారినపడుతున్నారు. ఇది క్రమంగా మధుమేహం, రక్తపోటు తదితర దీర్ఘకాలిక రోగాలకు దారి తీస్తోంది. లాన్సెట్ నివేదిక ప్రకారం 1990లో 0.4 మిలియన్లతో పోలిస్తే 2022లో భారత దేశంలో 5 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసు పిల్లల్లో ఊబకాయం దాదాపు 12.5 మిలియన్ల వరకు పెరిగిందని వెల్లడైంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్)లో దేశం లోని 33 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఐదేళ్ల లోపు పిల్లల్లో ఊబకాయం సమస్య తీవ్రంగా ఉందని తేలింది. మహారాష్ట్ర, గుజరాత్, త్రిపుర, లక్షద్వీప్, జమ్మూకశ్మీర్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, బెంగాల్, ఆంధ్రప్రదేశ్, లద్దాఖ్‌లో ఐదేళ్ల లోపు పిల్లల్లో అధిక బరువు ఉన్నవారి సంఖ్య పెరిగింది. 201516లో చేపట్టిన కుటుంబ సర్వే ప్రకారం అధిక బరువు ఉన్న చిన్నారులు 2.1% నుంచి 3.4 శాతానికి చేరుకున్నారు. 2016లో 519 సంవత్సరాల వయసు గల 340 మిలియన్ల మంది పిల్లలు, యుక్తవయసులో ఉన్నవారు ఊబకాయంతో ఉండగా, 2020లో 5 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న 39 మిలియన్ల మంది పిల్లలు ఉన్నారు. దేశవ్యాప్తంగా కేవలం చిన్నారుల్లోనే కాదు, మహిళలు, పురుషుల్లోనూ ఊబకాయం పెరిగిపోతోంది. మహిళల్లో 20.6% నుంచి 24 శాతానికి, పురుషుల్లో 18.9 శాతం నుంచి 22.9 శాతానికి చేరింది. చిన్నారులు సహా పెద్దవారి లోనూ ఊబకాయం పెరిగిపోవడానికి శారీరక శ్రమ తగ్గిపోవడం, ఆహార పద్ధతులే కారణంగా ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గత 15 ఏళ్లుగా స్థిరమైన ఆర్థిక వృద్ధి కారణంగా ప్రజల ఆదాయాలు పెరిగాయి. ఆర్థికంగా ఎదగడమే భారతీయుల్లో ఊబకాయం పెరగడానికి కారణమని అభిప్రాయపడుతున్నా, ఆహార అలవాట్లు సరిగ్గాలేకపోవడం, జింక్ ఫుడ్స్ వంటివి ఎక్కువగా తీసుకోవడం మరో ప్రధాన సమస్యగా వైద్యులు పేర్కొంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం బాడీ మాస్ ఇండెక్స్ (బిఎంఐ) 25 దాటితే అధిక బరువుతో ఉన్నట్టే. బిఎంఐ 30 దాటితే అత్యంత అధిక బరువు. అదే ఊబకాయంగా పరిగణిస్తారు. శరీరంలో కొవ్వు ఎంత పెరిగితే, ఇన్సులిన్ చర్యకు అంత అడ్డంకి ఏర్పడుతుంది. ముఖ్యంగా పొత్తికడుపు, కాలేయం, పాంక్రియాస్‌లో కొవ్వు పేరుకుపోయినప్పుడు ఇన్సులిన్ ఉత్పత్తికి ఆటంకం కలుగుతుంది. భారతీయుల్లో కాలేయం, ప్యాంక్రియాస్‌లో కొవ్వు నిల్వలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఊబకాయం వల్లనే భారతదేశంలో కార్డియో వాస్కులర్ డిసీజ్, టైప్2 డయాబెటిస్, కీళ్ల సమస్యలు, స్లీప్ అప్నియా, కొన్ని క్యాన్సర్లు, శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మానసిక ఆరోగ్య సమస్యలు కూడా ఎదురవుతున్నాయి. దేశ జనాభా ప్రయోజనాలను పొందాలంటే, ఆరోగ్య పారామితులను మెరుగుపర్చడానికి అనారోగ్యకరమైన ఆహార విధానాలను, పెరుగుతున్న ఊబకాయ రేట్లను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని 202324 ఆర్థిక సర్వే పేర్కొంది. గత సంవత్సరం ఏప్రిల్‌లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) తాజా ఆహార మార్గదర్శకాలను జారీ చేసింది. దేశంలో మొత్తం వ్యాధుల భారంలో 56.4% అనారోగ్యకరమైన ఆహారాల వల్లనే దాపురిస్తోందని పేర్కొంది. చక్కెరలు, కొవ్వుతో నిండిన, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల వినియోగం అమాంతంగా పెరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేసింది. క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడం, ఆహార విధానాలను మార్చుకోవడం ద్వారా ఊబకాయం సమస్య నుంచి బయటపడవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.